

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

శనివారం 3-8-2024 పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# 246 కేజీల గంజాయి పట్టివేత

## అనకాపల్లి ఎస్పీ దీపిక పాటిల్ వెల్లడి




**అనకాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** సుమారు రూ.12 లక్షల విలువ గల 246 కేజీల గంజాయిను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను తెలియజేసారు. చీడికాడ, రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులలో మొత్తం రూ.12,30,000/- విలువ గల 246 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఈకో స్టార్ పాసింజర్ వాహనం, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సిహెచ్.స్వామి నాయుడు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, చీడికాడ ఎస్సై జి.నారాయణరావు, రావికమతం ఎస్సై జి.ధనుంజయ నాయుడు, బుచ్చేయ్యపేట ఎస్సై డి.ఈశ్వరరావు, ఆయా స్టేషన్ ల సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ ఎంవీవీ, ఆడిటర్ జీవీకి షాక్

## -హయగ్రీవ భూముల్లో అక్రమ మైనింగ్‌కు భారీ జరిమానా
## -15రోజుల్లో రూ.5.43కోట్లను చెల్లించాలని ఆదేశాలు





**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్, గోపాలపురం వైసీపీ పరిశీలకులు గన్నమన వేంకటేశ్వరరావు (జీవీ)లకు భారీ షాక్ తగిలింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని హయగ్రీవ భూముల్లో అక్రమ మైనింగ్ చేపట్టడంపై విశాఖ జిల్లా భూగర్భ, గనుల శాఖ శుక్రవారం కొరడా రలిపించింది. రూ.5.43కోట్ల జరిమానా విధించడమే కాకుండా నోటీసు అందుకున్న 15రోజుల్లో సొమ్ము చెల్లించాలని కూడా అధికారులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఎండాడ లోని సర్వే నంబర్ 92లో 12.5 ఎకరాల్లో భూగర్భ, గనుల శాఖ అనుమతి లేకుండా ఎంవీవీ, మిగతా 2లో

## విశాఖలో వీధులు, కాలనీలు

# నిత్యం పరిశుభ్రపరచండి

## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్



**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నగరంలో గల వీధులు, కాలువలు నిత్యం పరిశుభ్రపరచాలని, రోడ్ల పై, కాలువలలో వ్యర్థాలు లేకుండా చూడాలని జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను మిగతా 2లో

# ఓపెన్ స్కూల్ ద్వారా చదువును కొనసాగించాలి

## -ఉపాధి కూలీలు, పొదుపు సంఘాల సభ్యులు, కార్మికులు చదువుకోవాలంటూ పిలుపు
## -విజయనగరం కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ -27లోగా రిజిష్టర్ చేసుకోవాలని సూచన



**విజయనగరం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. చదువుకోడానికి సార్వత్రిక విద్య ఒక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారంతా పదో తరగతి లేదా ఇంటర్ పరీక్షలను ఓపెన్ స్కూల్‌ద్వారా రాసి, అర్ధాంతరంగా ఆగిపోయిన తమ చదువును కొనసాగించవచ్చునని సూచించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తన ఛాంబర్‌లో కలెక్టర్ అంబేద్కర్ శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోస్టర్లను ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ గురించి డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఎటువంటి విద్యార్హతలు లేనివారు, చదువును మధ్యలో వదిలేసిన వారు నేరుగా పదోతరగతి పరీక్షలకు హాజరయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఒక చక్కని మార్గమని అన్నారు. పదోతరగతి లేదా ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైనవారు ఇంటర్ పరీక్షలకు హాజరు కావచ్చునని సూచించారు. ఆగస్టు 31వ తేదీ నాటికి 14 సంవత్సరాలు నిండేవారంతా పరీక్షలకు హాజరు కావచ్చునని తెలిపారు. పదోతరగతి లేదా ఇంటర్ పరీక్షలకు హాజరు కావాలనుకొనేవారు ఈ నెల 27వ తేదీలోగా తమ పేర్లను ఆన్‌లైన్లో లేదా ఎంఈఓ కార్యాలయాల్లో రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిష్ట్రేషన్ ప్రక్రియకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పదోతరగతి పరీక్షలకు హాజరుకావాలనుకొనేవారు రిజిష్ట్రేషన్ ఫీజు రూ.100, ఇంటర్ పరీక్షలకు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పరోతరగతికి హాజరయ్యే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటి, దివ్యాంగులు, మహిళలు రూ.900 ఫీజు, ఇతరులు రూ.1300 చెల్లించాలని తెలిపారు. అలాగే ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, మహిళలు రూ.1100, రూ.1400 చెల్లించాలని తెలిపారు. ఈ నెల 27వ తరువాత నుంచి సెప్టెంబరు 4వ తేదీవరకు రూ.200 అపరాద రుసుముతో ఫీజులు చెల్లించవచ్చునని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం కల్పిస్తున్న ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ విద్యార్హతలను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, ఉపాధిహామీ కూలీలు, పారిశుధ్య కార్మికులు, నైట్ వాచ్‌మెన్లు, ఆఫీస్ సబార్డినేట్లు, డ్రైవర్లు, మహిళా సంఘాల సభ్యులు, కార్మికులు, పదోతరగతి ఉత్తీర్ణులై చదువు మానేసినవారు, గృహిణులకు చక్కని అవకాశమని పేర్కొన్నారు. ఉపాధిహామీ వేతనదారులు, కార్మికులు, గ్రామీణ మహిళా సంఘ సభ్యులు, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఒక్కో విభాగం నుంచి కనీసం 500కు తగ్గకుండా ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరయ్యేలా చైతన్య పరచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే మిగతా 2లో

# జిల్లాకే తలమానికం.. స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనం!

## -శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్
## -ప్రత్యేక ఆకర్షణగా జాతీయ పతాక ర్యాలీ



**శ్రీకాకుళం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మువ్వన్నెల పతాక రెపరెపలతో సిక్కోలు గడ్డ మురిసిపోయింది... గాంధీ మందిరం బృందం తో పాటు ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రతినిధి బృందం శ్రీకాకుళం నగరంలో అంబేద్కర్ ఆడిటోరియం నుంచి శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరం స్వతంత్ర సమరయోధుల స్మృతి వనం వరకు జాతీయ పతాకాన్ని భుజాలపై మోసుకొని తీసుకువెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి మనసు జాతీయభావం, దేశభక్తితో నిండి పోయింది. అనంతరం గాంధీ మందిరంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో మువెన్నెల పతాకం మెరిసి మురిసిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, శాసన సభ్యులు గొండు శంకర్ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ మందిరం, స్వతంత్ర సమరయోధుల స్మృతివనంలో అడుగు పెట్టగానే మనసు భావోద్వేగానికి గురవుతోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గాంధీ మందిరం, ఇంతమంది స్వతంత్ర సమరయోధులు విగ్రహాలు, జాతీయ జెండా ఏర్పాటు ఒకే చోట ఉండడంతో ఈ ప్రదేశం ఓ చారిత్రాత్మక ఘట్టాన్ని రూపుదిద్దుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరి మదిలో శాశ్వతంగా నిలిచిపోయేలా గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనం నిర్మాణాన్ని అభినందించారు. స్వతంత్ర సమరయోధుల ఆశయాలను, దేశభక్తిని భావితరాలకు తెలియజేయడంలో గాంధీమందిర కమిటీ సభ్యులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ భారతీయ జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమంలో, ర్యాలీలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే తరాలవారికి ఇది ఒక స్ఫూర్తి అన్నారు. విద్యార్థులు, ప్రజలు స్మృతివనాన్ని సందర్శించి త్యాగధనుల స్ఫూర్తిని అందిపుచ్చుకునేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహణకు సహకరిస్తామన్నారు. దేశానికి రెండు కళ్లుగా నిలుస్తున్న సైనికుడు, రైతుల ప్రతిరూపంతో కూడిన అరుదైన విగ్రహాన్ని తనవంతుగా స్ఫూర్తివనంలో ప్రతిష్టిస్తామని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుండి త్రివిధ దళాల్లో దేశరక్షణ కోసం ఉండడం చాలా గర్వపడాల్సిన విషయం అన్నారు. అయితే క్రింది స్థాయిలో విధులు నిర్వహిస్తున్న వారు మిగతా 2లో

# పంట వేసిన ప్రతి కౌలు రైతుకు రుణం అందాలి

## విజయనగరం సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్




**విజయనగరం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పొలంలో పంట వేసిన ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ నుండి పంట రుణం అందాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. 70 కోట్ల రుణాలను కౌలు రైతులకు ఈ ఏడాది అందించాలని తెలియారు. సీసీ ఆర్ సి కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ఏడాది రుణం అందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో జె.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13 వేల సీసీ ఆర్ సి కార్డులను కౌలు రైతులకు ఇవ్వడం జరిగిందని, మండల వారీగా ఆ జాబితాలను బాంక్ అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. ఓనర్స్ తీసుకుంటున్నారు కనుక కౌలు దారులకు రుణాలు ఇవ్వలేకపోతున్నామని కొంతమంది బ్యాంకర్లు జేసీ దృష్టికి తెచ్చారు. పంట వేసిన వారికే పంట రుణం పొందే అర్హత ఉంటుందని, కౌలు మిగతా 2లో

# 'ఎర్రమట్టి దిబ్బల' ఘటనపై గనుల శాఖ నోటీసులు

## జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఫిర్యాదుపై స్పందించిన




**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాత ఎర్ర మట్టి దిబ్బల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చేసిన ఫిర్యాదుపై విశాఖ గనుల శాఖ స్పందించి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎర్రమట్టి దిబ్బల్లో విధ్వంసానికి పాల్పడుతున్నారని, వాస్తవానికి ఆ ప్రాంతమంతా సీఆర్‌జెడ్ పరిధిలోకి వస్తుందని గత నెల 18న మూర్తి యాదవ్ గనుల శాఖకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ శాఖలు నుంచి అనుమతులేవీ లేకుండా నేరెళ్ళ వలస గ్రామం సర్వే నంబర్ 118/5 ఏ (పాత సర్వే నంబర్ 49/1)లో 'ది భీమునిపట్నం మ్యూచువల్ ఎయిడెడ్ కో-అపరేటివ్ బిల్డింగ్ సొసైటీ' అక్కడి 278.95 ఎకరాల్లో అక్రమంగా తవ్వకాలు చేపట్టిందన్నది ఆరోపణ. ఎర్రమట్టి దిబ్బల్లో అక్రమ లే అవుట్ వేయడమే కాకుండా రోడ్ల నిర్మాణం కోసం 39,454క్యూబిక్ మీటర్ల కంకర ఉపయోగించారని మైనింగ్ అధికారులు ప్రాథమికంగా తేల్చారు. వాస్తవానికి ఎర్రమట్టి దిబ్బలున్న ప్రాంతంలో ఏపీ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్-1966ను అక్రమార్కులు ఉల్లంఘించారు. ఈ మేరకు తమకు 15రోజుల్లోగా వివరణ కూడా మిగతా 2లో

# 'స్థానిక' ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స!

## జగన్ అనూహ్య నిర్ణయం.. అంతటా చర్చ



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోటీకి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును వైసీపీ అధిష్ఠానం ఖరారు చేసింది. వివిధ వర్గాల అభిప్రాయాల్ని సేకరించాక బొత్స పేరును పరిగణలోకి తీసుకున్నట్టు ఆ పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఈ సీటులో వైసీపీ తరఫున వంశీకృష్ణ గెలుపొంది ఆ తర్వాత జనసేనలో చేరారు. ఆ పార్టీ తరఫున విశాఖ దక్షిణ ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో ఎమ్మెల్సీ సీటు ఖాళీ కావడంతో జిల్లా కలెక్టర్ ఇటీవల ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. 2027వరకు ఉండే ఈ పదవికి అనూహ్యంగా బొత్స పేరును ఖారారు చేయడంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అంతర్యమేమిటో అంటూ అన్నింటా చర్చ జరుగుతోంది. ఈ నెల 20న జరగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీవీఎంసీ కార్పొరేటర్లతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎక్స్ అఫిషియో సభ్యులంతా ఓటేస్తారు. ఈ నెల 13వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 841ఓట్లుండగా వైసీపీకి 615 ఓట్లు, టీడీపీకి 215 ఓట్లు, 11ఖాళీలున్నాయి.

**రంగంలోకి దిగిన**

స్థానిక ఎమ్మెల్సీ పోటీలో అనూహ్యంగా బొత్స పేరు తెరపైకి వచ్చింది. వాస్తవానికి ఈ సీటును వైసీపీలోని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేర్లు జాబితాలో పేర్లుండేవి. అయితే జిల్లా వ్యాప్తంగా అమర్ తీరుపై కేడర్ అసంతృప్తితో ఉంది. దీంతో మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు పేరు కూడా ఓ దశలో తెరపైకి వచ్చింది. కానీ శుక్రవారం అనూహ్యంగా మిగతా 2లో

# నకిలీ పత్రాలతో బురిడీ!

## -లలితానగర్‌లో ఆస్తిని కాజేసేందుకు ప్రభుత్వ విభాగాలతోనూ కుమ్మక్కు
## -జీవీఎంసీ, ఈపీడీసీఎల్ నుంచి ఫేక్ డాక్యుమెంట్లు



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అడ్డదారులతో ఆస్తిని కాజేసేందుకు ప్రయత్నించిన నలుగుర్ని ఫోర్త్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. తమకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని, ఓ వ్యక్తి మృతికి కూడా కారణమైనందుకు, చట్టాన్ని, న్యాయాన్ని ధిక్కరించి ఆస్తిని సొంతం చేసుకునేందుకు పాల్పడినందుకు వారంతా పోలీసులకు చిక్కారు. న్యాయస్థానం ఆదేశాలతో అరెస్టయ్యారు. పోలీసులపైనా తప్పుడు ఫిర్యాదులతో హడావుడి చేయడంతో చివరకు వారి పాపం పండిరది. మరొకరి ఆస్తిని కాజేసేందుకు జీవీఎంసీ, ఈపీడీసీఎల్ సిబ్బందితో కుమ్మక్కై నకిలీ పత్రాలు, తప్పుడు దస్తావేజులు, మోసపూరిత డాక్యుమెంట్లు సృష్టించిన విషయాన్ని పోలీసులు పటాపంచలు చేశారు. బంధువులు సైతం నివ్వెరపోయేలా చేసిన వారిపై కేసు నమోద్కెంది. బాధితులు సాక్ష్యాత్తూ నగర పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించి, జరిగిందంతా వివరించగా, సీపీ ఆదేశాల మేరకు మిగతా 2లో

# ఏటీఎంల్లో డబ్బులు కాజేస్తున్న అంతరాష్ట్ర దొంగ అరెస్టు

## వివరాలు వెల్లడించిన క్రైం డీసీపీ వెంకటరత్నం




విశాఖపట్నం, ఆగస్టు 2: ఏటీఎంలో వినియోగదారుల్ని బురిడీ కొట్టించి వారి పిన్ నంబర్ కనుక్కుని, వారికి వేరే కార్డులిచ్చేసి, వారి ఖాతాల్లోని నగదు కాజేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను గాజువాక నేర విభాగ పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాల్ని క్రైం డీసీపీ వెంకటరత్నం శుక్రవారం మీడియాకు వెల్లడిరచారు. గత నెల 13న ఓ మహిళ పాత గాజువాకలోని ఓ ఏటీఎం సెంటర్‌కు వెళ్లి తన పూర్తయ్యాక రశీదు కోసం ప్రయత్నించారు. ఆమె వెనుకే ఉన్న ఓ వ్యక్తి తాను తీస్తానని నమ్మించి ఆమె పిన్ మిగతా 2లో

# గ్రేటర్ 'స్టాండింగ్'లో వంశీకృష్ణ 'కీ రోల్'

## -కూటమికే 'స్థాయీ' దక్కేందుకు పక్కా ప్లాన్
## -గెలిపించి తీరుతానని హామీ



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ స్థాయీ సంఘం ఎన్నికల్లో కూటమి పార్టీకి విజయం దక్కేలా విశాఖ దక్షిణ ఎమ్మెల్యే, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రణాళిక రచిస్తున్నా రు. ఈ నెల 7న జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే టీడీపీ, వైసీపీ తరఫున చెరో 10మంది కార్పొరేటర్లు తమ నామినే షన్లు సమర్పించారు. గత మూడేళ్లగా వైసీపీయే ఈ స్టాండిరగ్ కమిటీని దక్కించుకుంటూ వస్తోంది. అయితే మొన్నటి సాధారణ ఎన్నికల్లో కూటమి పార్టీ విజయ దుందుభి మోగించడంతో ఈ సారి స్థాయీ ఎన్నికల్ని కూడా తమ పార్టీయే విజయం సాధించేలా టీడీపీ తలపెట్టింది. అందుకు నయానో, భయానో నెట్టుకుంటూవస్తోంది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో జనసేనతో పాటు బీజేపీ, సీపీఐ, సీపీఎంలకు స్థానం దక్కలేదు. ఆయా పార్టీల నుంచి ఎవరూ పోటీలో లేరు. టీడీపీ కూడా జనసేనకు చోటివ్వకుండానే బరిలో దిగింది. అయినప్పటికీ టీడీపీకే స్థాయీ సంఘం దక్కాలంటూ వంశీకృష్ణ రంగంలోకి దిగారు. అటు జనసేనతో పాటు ఇటు బీజేపీ, సీపీఎం, సీపీఐ కార్పొరేటర్లను ఒప్పించి కూటమి పార్టీకే మద్దతు పలకాలని వంశీకృష్ణ ఒంటికాలితో విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం వివిధ పార్టీలతో జరిపిన సమీక్షలో కూడా వంశీకృష్ణ ఇదే విషయాన్ని కుండ బద్ధలు కొట్టినట్టు నేతలు చెబుతున్నారు.

**ఇవిగో బలాబలాలు**

జీవీఎంసీ పరిధిలోని 98కార్పొరేటర్లలో వైసీపీ 58స్థానాల్ని దక్కించుకుంది. వైసీపీకే స్టాండిరగ్ కౌన్సిల్ దక్కేలా ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పటికే ఏడుగురు వైసీపీ కార్పొరేటర్లు వైసీపీలో చేరారు. మరో ఐదుగురు జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. దీంతో మిగతా 2లో

# మాజీ ఎంపీ ఎంవీవీ, ఆడిటర్ జీవీకి షాక్

(మొదటి పేజీ తరువాయి)

జీవీ అక్రమ మైనింగ్ చేపట్టారన్నది అభియోగం. వాస్తవానికి వీరిద్దరూ నకిలీ పత్రాలు సృష్టించి తమను మోసం చేశారని, బెదిరించి సంతకాలు తీసుకున్నారని ఇప్పటికే హయగ్రీవ జగదీశ్వరుడు ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఎంవీవీ, జీవీతో పాటు బాలాజీ అనే బిల్డర్‌పైనా అభియోగాలున్నాయి. అయితే ఎంవీవీ మాత్రం హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ క్రమంలో భూగర్భ, గనుల శాఖ ఇచ్చిన నోటీసులు ఎంవీవీ, జీవీకి మరింత షాక్ తగిలించాయి.

# ఓపెన్ స్కూల్ ద్వారా చదువును కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్ పరీక్షలకు కూడా కనీసం 1500 మంది ఈ ఏడాది హాజరయ్యేలా చూడాలన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు, టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే వారి సంఖ్యను దశలవారీగా పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఇఓ ఎన్. ప్రేమ్‌కుమార్, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ, డివిఇఓ ఎస్.భీమశంకర్, డిసిఎల్ సుబ్రమణ్యం, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతినాయుడు, అసిస్టెంట్ కంట్రోలర్ టి.సన్యాశిరాజు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాకే తలమానికం

# స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనం

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, ఉన్నత పదవుల్లో కూడా మనజిల్లా వాసులు విధులు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి దాతలు, ఎన్జీఓలు ముందుకు వచ్చి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అనంతరం పింగళి వెంకయ్య విగ్రహ దాత గుత్తు సరస్వతి కుటుంబంతోపాటు జాతీయ జెండాను మోసిన ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రతినిధి శ్రీశ్రీ శ్రీకాంతు మేమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. గాంధీ మందిర కమిటీ బృందం కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్లకు మెమెంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.ప్రసాద్ రావు, జామి భీమశంకర్, సురంగి మోహనరావు, నటుకుల మోహన్, కొంక్యాన వేణుగోపాల్, బాడాన దేవభూషణ రావు, నూక సన్యాసిరావు, పొన్నాడ రవి కుమార్, కొంక్యాన మురళీధర్, మహిబుల్లా ఖాన్, నక్క శంకర రావు, ఎంవిఎన్ భట్లు, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, గుత్తు రవి, శాస్త్రి, నిక్కు అప్పన్న, పైడి హరనాథ్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, సీఐ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణ రావు, భోగేల ఉమా మహేశ్వర రావు, టెక్కం రాంగోపాల్ టీడీపీ నాయకులు రెడ్డి గిరిజా శంకర్, రౌతు సంతోష్, నవీన్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స!

(మొదటి పేజీ తరువాయి)

బొత్సే తమ అభ్యర్థి అంటూ వైసీపీ ప్రకటించడంపై చర్చ జరుగుతోంది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ చీపురుపల్లి వైసీపీ తరఫున పోటీలో దిగి ఓడిపోయారు. బొత్స సతీమణి ర%ఝ%ళ్సీ విశాఖ ఎంపీగా వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో రాజకీయ కురువృద్ధుడిగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ నేతగా బొత్సకు పేరుంది. ఉమ్మడి జిల్లాలోని వైసీపీ నేతలందరికీ ఆయన సుపరిచితులే. అందుకే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఆయన పేరును ఖరారు చేస్తూ వైసీపీ నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు.

# 'ఎర్రమట్టి దిబ్బల' ఘటనపై గనుల శాఖ నోటీసులు



(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని, లేదంటే భీమునిపట్నం మ్యూచువల్ ఎయిడెడ్ కో-అపరేటివ్ బిల్డింగ్ సొసైటీపై చట్ట పరంగా ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలంటూ గనుల శాఖ తన నోటీసుల్లో స్పష్టం చేసింది. ప్రపంచ స్థాయిలో పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొంది, మన వారసత్వ సంపదగా ఎర్రమట్టి దిబ్బలున్నాయని, వాటిల్లో అక్రమాలు సహించేది లేదని ఈ సందర్భంగా మూర్తి యాదవ్ హెచ్చరించారు.

# గ్రేటర్ 'స్టాండింగ్'లో వంశీకృష్ణ 'కీ రోల్'

(మొదటి పేజీ తరువాయి)

కూటమి తరఫున భాగస్వామ్యం పెరిగింది. స్టాండిరగ్ కమిటీని చేజిక్కించుకునేందుకు అడుగు దూరంలోనే ఉంది. దీంతో ఇప్పుడు వంశీకృష్ణ రంగంలోకి దిగారు. వైసీపీని వీడీ ఆయన గత ఎన్నికల సమయంలో జనసేనలో చేరారు. అంతేనా విశాఖ దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇదే ఉత్సాహంతో జీవీఎంసీలోని స్థాయీ సంఘాన్ని కూడా ఎలాగోలా దక్కించుకునేందుకు కార్పొరేటర్లందరి సహాయం కోరుతున్నారు. భవిష్యత్తులో తన సహకారం ఉంటుందని చెబుతూ వస్తున్నారు. టీడీపీ కార్పొరేటర్లే స్టాండిరగ్ కమిటీ దక్కించుకోవాలని వ్యూహరచనలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే కావడం, జనసేనకు జిల్లా అధ్యక్షుడిగా ఉండడంతో అటు జనసేన కార్పొరేటర్లను బుజ్జగిస్తూనే ఇటు టీడీపీకి ఓటేయాలని (క్రాస్ ఓటింగ్‌కు వైసీపీ కార్పొరేటర్లను ప్రోత్సహిస్తూనే) కోరుతున్నారు. ఏం జరుగుతుందో చూడాల్సిందే.

# సిర్లపాలెంలో ఇనాం భూమి సమస్యలపై గంటాకు వినతి



**అనందపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం సిర్లపాలెం గ్రామపంచాయతీలో గలసమ స్యలపై గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షు లు కోరాడ గౌరీ నాయుడు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావుకి దృష్టికి తీసుకు వచ్చారు సిర్లపాలెం గ్రామంలో ఇనాం భూములు సమస్యలు పరిష్కరించాలని, ఎంకమ్మ చెరువు పూడికపోయిందని 45 అడుగుల ఉన్న చెరువు గేడ్డ పూడికిపోయి ప్రస్తుతం పది అడుగుల ఉన్నదని దీనిని ఏర్పాటుకు చర్యలు చేపట్టి చెరువుకు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు అలాగే మరిడమ్మ గుడి రోడ్డు ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు గ్రామంలో రామాలయం నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని గుడి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. వీటిపై స్పందించిన శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు గౌరి నాయుడు తెలిపారు.

# నగరంలో వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్రపరచండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ లోని 9, 12 వార్డుల పరిధిలోని ఆరిలోవ ప్రాంతంలో ఎర్ని దుర్గానగర్, ఎం.ఎస్.ఎఫ్-2 ఎస్.కె.ఎం.ఎల్ నగర్ బి.ఆర్.టి.ఎస్ వద్ద గల అన్న క్యాంటీన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పర్యటిస్తూ నగరంలో గల వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్ర పరచాలని, వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మలేరియా, డెంగ్యూ, అతిసార వ్యాధులను నియంత్రించుటకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పై ప్రజలకు అవగాహనను కల్పించాలని, చిన్న కాలువలతో పాటు ప్రధాన గెడ్డలలో పూడికలను తొలగించాలని, వర్షాలకు ప్రధాన కాలువలలో కొండల నుండి వచ్చే నీటికి వ్యర్థాలు అడ్డుపడకుండా కాలువలలో గ్రిల్స్ ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లిని, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వారి విధులు, పనివేళలను అడిగి తెలుసుకుని ప్రతి ఇంటి నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా తడి -పొడి వ్యర్థాలను వేరుగా సేకరణ జరగాలని సహాయక వైద్యాధికారి డాక్టర్ కిషోర్ ను కమిషనర్ ఆదేశించారు.

తదుపరి ఎం.ఎస్.ఎఫ్-2ను సందర్శించి క్లోజ్డ్ కంపార్ట్ సిస్టమ్ పనితీరును పరిశీలించారు. క్లాప్ వాహనాల ద్వారా వచ్చిన వ్యర్థాలను నేలపై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుందని, అందుకు ప్రత్యేకమైన పరదా పై వేసి వ్యర్థాలను నిల్వ ఉంచకుండా ఏ రోజు వ్యర్థాలు ఆ రోజే కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్ ఆదేశించారు. కాంపాక్ట్ బిన్నులు ఎన్ని ఉన్నాయి? రోజుకుఎన్ని ట్రిప్పులు ద్వారా వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని సహాయ వైద్యాధికారిని కమిషనర్ ఆరా తీశారు.అనంతరం ఎస్.కె.ఎం.ఎల్ నగర్ లోని అన్న క్యాంటీన్, 9వ వార్డు బి.ఆర్.టి.ఎస్ సర్వీస్ రోడ్డు వద్ద అన్నా నగర్ లోని అన్న క్యాంటీన్ లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షణ రాజును కమీషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కార్యనిర్వాహ ఇంజనీరు శాంతిరాజు, ఏ.ఎం.ఓ. హెచ్ కిరణ్, సహాయక ఇంజనీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో బురిడీ!

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు రంగంలోకి దిగారు. ఇంటి యాజమాని మృతితో విచారంలో మునిగిపోయిన సమయాన్ని చూసి ఇంటి తాళాలు పగలుగొట్టి మరీ ఇంటిని ఆక్రమించేసిన వారిపై పోలీసులు కొరడా రలిపించారు. వారి మోసాల చిట్టా బయట పడడంతో చివరకు కటకటాలపాలయ్యారు. ఆస్తి కోసం ఒక కుటుంబాన్ని క్షోభకు గురి చేసిన తండ్రి, ఇద్దరు కుమార్తెలు, అల్లుడ్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

**ఆస్తి కోసం పోలీసులపైనా రుబాబు..**

లలితానగర్‌కు చెందిన కొల్లి కృష్ణవేణి, కృష్ణారెడ్డికి డోర్ నంబర్ 49-3-7/2లో రెండు అంతస్తుల ఇల్లు ఉంది. కృష్ణారెడ్డి రైల్వేలో పని చేసి రిటైర్డై, 2003లో ఆయన మృతి చెందారు. కృష్ణవేణి దంపతులకు పిల్లలు లేరు. దీంతో ఆమె బాధ్యతులన్నీ ఆమె తమ్ముడు వాసు చూసుకునేవారు. కృష్ణారెడ్డి తమ్ముడు తమ్మారెడ్డి పెద్ద కుమార్తె దుర్గాసి రాజ రాజేశ్వరిని పెంచుకుందామని కృష్ణవేణి భావించారు. అయితే రాజేశ్వరి ఆమెతో సరిగ్గా ఉండకపోవడం, కష్టం వచ్చినప్పుడు అండగా నిలవకపోవడంతో కృష్ణవేణి మంచి చెడులన్నీ ఆమె సోదరుడు వాసు, మరదలు రాజ్యలక్ష్మి చూసుకునేవారు. అయినప్పటికీ కృష్ణవేణి తన పేరిట ఉన్న ఆస్తిలో ఒక భాగాన్ని రాజేశ్వరికి ఇచ్చేందుకే నిర్ణయించుకున్నారు. పైఅంతస్తును రాజేశ్వరి పేరిట, కింద పోర్షన్‌ను తమ బాగోగులు చూసిన వాసుకు ఇచ్చేందుకు పత్రాలు కూడా సిద్ధం చేసేశారు. ఆ తర్వాత కేన్సర్ కారణంగా ఆమె మృతి చెందారు. కృష్ణవేణి ఆస్తి మొత్తాన్ని కాజేసేందుకు తమ్మారెడ్డి కుటుంబం స్కెచ్ వేసింది. వాస్తవానికి ఆస్తి విషయం మొత్తం కుటుంబంలో అందరికీ తెలుసు. అయినా తప్పుడు పత్రాలతో ఆస్తి మొత్తం కొట్టేద్దామని వారంతా పన్నాగం పన్నారు.

దీంతో మానసికంగా కుంగిపోయిన వాసు గతేడాది నవంబర్ 26న మృతి చెందారు. రిజిస్టర్డ్ వీలునామా ఉన్నా, తమ్మారెడ్డి కుటుంబ సభ్యుల్ని పోలీసుల్ని సైతం బురిడీ కొట్టించారు. మరో పెద్ద మనిషిని ఆసరాగా చూపించి దూషించేవారు. కృష్ణవేణి ఇంటిని పూర్తిగా ఆక్రమించుకోవాలన్న దురాశతో లలితానగర్‌లోనే ఉంటున్న ఆమె మరిది తమ్మారెడ్డి, తమ్మారెడ్డి పెద్ద కుమార్తె రాజరాజేశ్వరి, చిన్న కుమార్తె కొవ్వూరి హిమ ప్రియ, చిన్న అల్లుడు కొవ్వూరి లక్ష్మణరెడ్డి పక్కా స్కెచ్ వేశారు. 2023 జూన్ 25న ఇంట్లో ఎవరూ లేని సమయంలో వీరంతా తాళాలు పగలగొట్టి లోనకు వెళ్లిపోయారు. తమదే ఆస్తంతా అంటూ వాసు కుటుంబ సభ్యుల పట్ల గేలి చేసేవారు. పోలీసులు ప్రశ్నించగా వారినీ దుర్భాషలాడారు. అయితే ఆ ఇంట్లో తమకూ వాటా ఉందని, సరైన పత్రాలు చూపించినా అప్పటి ఫోర్త్‌టౌన్ సీఐ శ్రీనివాస్ రాజకీయ జోక్యంతో స్పందించలేకపోయారు. దీంతో తమ్మారెడ్డి కుటుంబ సభ్యుల ఆగడాలు మరింత మితిమీరాయి.

**కోర్టు ఉత్తర్వులు సైతం ధిక్కరిస్తూ..**

గతేడాది జూల్కె 23న దుర్గాసి రాజేశ్వరి విశాఖ కోర్టులో సివిల్ దావా వేశారు. తీర్పు పెండింగ్‌లో ఉండగానే కొల్లి తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు కృష్ణ వేణి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారు. దీనిపై వాసు కుటుంబ సభ్యులు స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలు కూడా వీరు లెక్కచేయలేదు. దీంతో తహసీల్దార్ వీరికి నోటీసులు జారీ చేశారు. నవంబర్ 21, 2023న శ్రీనివాస (వాసు) రెడ్డికి అనుకూలంగా నాలుగో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నుంచి డిస్మిస్ ఆర్డర్ వెలువడిరది. అయినా కూడా తమ్మారెడ్డి కుటుంబం ఆ ఇంటిని ఖాళీ చేయకుండా ప్రభుత్వ వ్యవస్థలన్నింటికీ సవాల్ విసిరింది. వాసు కుటుంబంపైనా తరచూ ఫిర్యాదులు చేసేవారు. అప్పటికే వాసు ఆ ఇంటిపై ఆస్తిపన్ను చెల్లిస్తూ వచ్చారు. విద్యుత్ బిల్లును కూడా తమకు నచ్చినట్టుగా మార్పించుకున్నారు. ఈ నేపథ్యంలో వాసు భార్య రాజ్యలక్ష్మి తన వద్ద ఉన్న ఆధారాలన్నీ పట్టుకుని పోలీసులు, రెవెన్యూ, అధికార యంత్రాంగం చుట్టూ కాళ్లరిగేలా తిరిగింది.

ఎవరికి వారు ఆ పని తమది కాదంటే తమది కాదని చెప్పేయడంతో చివరకు పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. జీవీఎంసీలోనూ అక్రమాలు జరిగాయని ఆమె ఆధారాలతో సహా చూపించింది. జీవీఎంసీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పద్మజతో కుమ్మక్కయిన సంఘటనను సమాచార హక్కు చట్టం ద్వారా సంపాదించిన పత్రాలతో సహా రుజువు చేసింది. ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్, ఎఫ్ఎంసీ నెం.230328066987ల్ని మార్పు చేయించి 230328066987 నంబర్‌కు మార్పు చేయించిన వైనాన్ని స్పష్టం చేసింది. కొల్లి తమ్మారెడ్డి ఫ్యామిలీ మెంబర్‌గా కొల్లి కృష్ణారెడ్డిని చేర్చి ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్‌ను సృష్టించారని సీపీ సైతం గుర్తించారు. ఆ డాక్యుమెంట్‌లో కొల్లి కృష్ణారెడ్డి డెత్ డేట్‌ను కూడా మార్పించేయడాన్ని పోలీసులు సునిశితంగా పరిశీలించారు. ఇళ్లు కాజేయాలన్న దురుద్దేశ్యంతో ఇవన్నీ చేయడంతో పోలీసులు మరోమారు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించారు. నిజనిర్ధారణ కోసం జీవీఎంసీ, ఈపీడీసీఎల్‌కు లేఖ రాశారు. సీపీ స్పందించి నిందితులపై ఐపీసీ సెక్షన్లను మార్పు చేయాలని సూచించారు. దీంతో కృష్ణవేణి ఆస్తిని అక్రమంగా కాజేయాలని చూసిన తమ్మారెడ్డి, తమ్మారెడ్డి పెద్ద కుమార్తె రాజ రాజేశ్వరి, చిన్న కుమార్తె కొవ్వూరి హిమ ప్రియ, చిన్న అల్లుడు కొవ్వూరి లక్ష్మణరెడ్డిని శుక్రవారం సీఐ విజయ్ కుమార్ ఆదేశాలతో ఎస్ఐలు వెంకట్రావు, ప్రమీల, ఏఎస్ఐ రాంభట్ల శ్రీనివాస్, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కొల్లి తమ్మారెడ్డి ఆతని ఇద్దరు కూమార్తెలు ఎండాడ సమీపంలోని ప్రముఖ ప్రైవేట్ ఇంటన్నేషనల్ స్కూల్‌లో పని చేస్తున్న దుర్గాసి రాజరాజేశ్వరి, విజయనగరంకు చెందిన కొవ్వూరి హిమప్రియ, చిన్న అల్లుడు కొవ్వూరి లక్ష్మణరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నలుగురు నిందితుల్ని కోర్టుకు హాజరుపరిచారు.

# పంట వేసిన ప్రతి కౌలు రైతుకు రుణం అందాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతులందరికీ రుణం వచ్చేలా చూడాలన్నారు. బాంక్ నుండి రుణం పొందిన వారు రుణం చెల్లించకుండానే అదే సర్వే నెంబర్ పై కొత్త రైతు రుణ కోసం వస్తున్నారని, రికవరీ కావడం లేదని బ్యాంకర్లు చెప్పారు . ఇటువంటి సమస్య పరిష్కారం కోసం కొత్త విధానం త్వరలో రాబోతోందని, ధాన్యం కొనుగోళ్ల సమయంలో వారు రుణం పొందిన ఖాతా కే డబ్బులు జమ అయ్యేలా చూస్తామని తెలిపారు. బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు కలిసి గ్రామాల్లో రైతుల వద్దకే వెళ్లి. రుణ దరఖాస్తులను తీసుకోవాలని సూచించారు. ఎల్.డి.ఎం అన్ని బ్యాంక్ ల అధికారులకు సర్కులర్ పంపాలని తెలిపారు. సీసీఆర్సి కార్డులు ఉన్న రైతులంతా అర్హులేనని, వారి పై ఎలాంటి అనుమానాలకు తావు లేదని వారికి పంట రుణాలు, పశు రుణాలను అందజేసి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు.

**పొలంబడి ఫలితాలు క్షేత్ర స్థాయి కి చేరాలి:**

పొలంబడి లో నేర్పుతున్న ఉత్తమ అభ్యాసాలు, సాంకేతిక అంశాలు, వాటి ఫలితాలు క్షేత్ర స్థాయి రైతు వరకు చేరాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల సమావేశం అనంతరం పొలంబడి పై సమీక్షించారు. ప్రతి మండలం లో పంట వారీగా,

ఎంత మంది రైతులు ఉన్నారు, వారిలో కౌలు రైతులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సమర్పించాలని తెలిపారు. ప్రతి పొలంబడి కార్యక్రమంలో ఎంత మంది రైతులు హాజరవుతున్నారు, అటెండన్స్ , ఫోటోలతో సహా పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు, ఎల్.డి.ఎం వివిఆర్ మూర్తి, పలు బ్యాంకుల ప్రతినిధులు, ఏ.డి.ఏ లు, ఏ.ఓ లు పాల్గొన్నారు.

# ఏటీఎంల్లో డబ్బులు కాజేసేందుకు అంతరాష్ట్ర దొంగ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

నంబర్ తెలుసుకోగలిగాడు. ఆ తర్వాత ఆమె చేతిలో ఉన్న ఏటీఎం కార్డును తీసుకుని, ఆమెకు మాత్రం మరో కార్డు ఇచ్చేశాడు. ఆమె కార్డు ద్వారా నిందితుడు వివిధ ఏటీఎంల్లో రూ.6లక్షల వరకూ విత్ డ్రా చేసేసినట్టు గుర్తించి బ్యాంకు సిబ్బంది, పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఐ కె.శ్రీనివాసరావు (సౌత్ సబ్ డివిజన్ క్రైం ఇన్‌స్పెక్టర్) సిబ్బందితో రంగంలోకి దిగారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇటీవల నమోద్కెన ఈ తరహా నేరాల్ని గుర్తించి, నిందితుల కోసం వేట కొనసాగించారు. గాజువాక, ద్వారకానగర్‌తో పాటు ఎస్‌కోట, పార్వతీపురం పరిధిలో అనేక నేరాలు జరిగినట్టు తెలుసుకున్నారు. విశాఖ పోలీస్ కమిషనర్ బగ్చీ, జేసీపీ ఫకీరప్ప, క్రైం డీసీపీ ఎం.వెంకటరత్నం, జోన్-2 క్రైం ఏసీపీ సీహెచ్ శ్యామలరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పశ్చిమ బంగా, ఒడిశాలాంటి పలుచోట్ల రోజుల తరబడి గాలించి, చివరకు గత నెల 31న రర్సిగూడ రైల్వేస్టేషన్ వద్ద సంజయ్ ఘోరాయ్ (37) అనే నిందితుడ్ని గుర్తించగలిగారు. ఆయన స్వస్థలం పశ్చిమ బంగాలోని బెహలా పనశ్రీ ప్రాంతంగా తేల్చారు.

**నాలుగు ప్రాంతాల్లో కేసులు**

నిందితుడు సంజయ్ ఘెరాయ్‌పై గాజువాక, ద్వారకా, ఎస్‌కోట, పార్వతీపురం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోద్కె ఉన్నాయి. గాజువాకకు చెందిన బాధితురాలి ఖాతాలో దొంగిలించిన రూ.6లక్షల్లో ప్రస్తుతానికి రూ.1,46,800స్వాధీనం చేసుకోగలిగామని, ట్రాన్సిట్ వారెంట్‌పై విశాఖకు తీసుకు వచ్చామని పోలీసులు తెలిపారు.

కోర్టు అనుమతితో మరోమారు ఆయన్ను కస్టడీలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారిస్తామన్నారు. నిందితుడు రైల్వే ప్లాట్‌ఫారం ఫ్లోర్ క్లీనింగ్ విభాగంలో క్లీనర్‌గా పని చేస్తూ చెడు అలవాట్లకు బానిసయ్యాడని, సులభంగా డబ్బులు సంపాదించాలనే కుట్రతో ఈ నేరాల్ని చేశాడన్నారు. ఏటీఎం కార్డును ఇతరులకు ఇవ్వవద్దని, పిన్ నంబర్ ఎవరికీ చెప్పొద్దని పోలీసులు ఈ సందర్భంగా సూచించారు.

## వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న

# వారికి ఫించన్లు పంపిణీ

## ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, పార్వతీపురం లో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అక్కడే తమ సచివాలయం సిబ్బంది ద్వారా పింఛను ను అందజేయడం జరిగిందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి మండలం కుమందాన పేటకు సంబంధించిన మరడానా అప్పల నరసమ్మ కి విశాఖపట్నం కెజిహెచ్ హాస్పిటల్ లో పింఛన్ కోమటిపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు అలాగే విశాఖ సాగర్ దుర్గ ఆసుపత్రి (ఐసీయూ) లో చికిత్స పొందుతున్న పూడి సీతమ్మ కు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ కలాం అందజేశారు. అనంతరం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి లో చికిత్స పొందుతున్న గ్రామానికి చెందిన వ్యక్తి కి వెటర్నరీ అసిస్టెంట్ ఎస్. మౌనిక అక్కడే ఫించన్ అందజేయడం జరిగిందని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు.

# మెలియాపుట్టి నూతన తాసిల్దార్ బాధ్యతలు స్వీకరణ



**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల నూతన తాసిల్దార్ గా నందిగాం హనుమంతరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన సారువకోట మండల తాసిల్దార్ గా పనిచేసి ఎన్నికల బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లాకు వెళ్లారు. నూతన తాసిల్దార్ కు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ,ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలు ,రైతుల సమస్యలు, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రెవిన్యూ అధికారులు అలసత్వం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వాన శంకరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం .వెంకటరావు, మనోహర్, కోటేశ్వరరావు, అన్నాజీ రావు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# పచ్చదనంతో పర్యావరణానికి మేలు

## కిడ్నీ ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**పలాస, ఆగష్టు 2 మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో పచ్చదనంతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాసలోని కిడ్నీ ఆస్పత్రి ప్రాంగణంలో ఆ నలుగురు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో అడవుల విస్తీర్ణం తగ్గిపోతోందని, రుతు పవనాల రాక ఆలస్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న అనర్థాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికే తీర ప్రాంతంలో మద అడవులను పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆస్పత్రి ప్రాంగణంలో పచ్చదనం పెంపొందిస్తే ఆహ్లాదంతో పాటు అధిక మొత్తంలో ప్రాణవాయువు లభించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన శివ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



**కే కోటపాడు, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం కె.కోటపాడు మండలంలోని కింతాడ పంచాయతీ శివారు రావాలమ్మపాలెంలో ఈనెల 27వ తేదీన వరిపొలాల్లో దమ్ము చేస్తుండగా జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బండారు శివసన్యాసయ్యపాత్రుడు(శివ) కుటుంబ సభ్యులను మాడుగుల శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి శుక్రవారం పరామర్శించారు. కింతాడలో మృతుడు శివ భార్య చంద్రకళను, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు తదితరులు ఉన్నారు.

# ఏకాభిప్రాయంతోనే ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స

## మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



**రావికమతం, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను ఏకాభిప్రాయంతోనే నిర్ణయించారని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య విలేఖరితో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికకు శుక్రవారం తాడేపల్లి నివాసంలో జగన్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారన్నారు. దీనిలో పాల్గొన్న పార్టీ శ్రేణులు అందరి ఏక అభిప్రాయంతోనే బొత్స సత్యనారాయణ ను అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. బొత్స విజయానికి సమిష్టిగా కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించారని తెలిపారు.

# డిమ్స్ కంప్యూటర్స్ 32వ వార్షికోత్సవం




**విజయనగరం టౌన్, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** నేటి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ చాలా ముఖ్యమని వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ ఆలవెల్లి శేఖర్ అన్నారు. శుక్రవారం డిమ్స్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో స్థిరపడాలనే విద్యార్థులు కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. 32 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాలు సాధించి దేశవిదేశాల్లో స్థిరపడినట్లు సంస్థ అధినేత కె.ఎస్.బి.కె.రాజు (డిమ్స్ రాజు) తెలిపారు. జిల్లాలో ఐ.ఎస్.ఓ.సర్టిఫికెట్ పొందిన ఏకైక శిక్షణ సంస్థ డిమ్స్ కంప్యూటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఫ్యాకలిటీ సురేష్, భవాని,సంధ్య వాసవీ క్లబ్ అధ్యక్షుడు చెన్నా బుచ్చి జనార్ధనరావు, కోశాధికారి విజ్జపు విజయ్ కుమార్, గుంపిన నారాయణరావు, సముద్రాల నాగరాజు, ఏ.వి.ఎస్.కుమార్, తమ్మాన మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఏర్పాటు చేసిన 32 సంవత్సరంల ప్రత్యేక కేక్ ను డిమ్స్ రాజు కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా

# పోస్టర్ రిలీజీ డా. కె.సుమన్



**విశాఖపట్నం, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** వాల్తేర్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆగస్టు 19వ తేది ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 18,19,తేదీలలో మెగా ఫోటో ప్రదర్శన సంబంధించిన పోస్టర్ ను విజయమెడికల్ సెంటర్ ఎం. డి., కె. డా.సుమన్, డైరెక్టర్ డా.సూర్యనారాయణ సమావేశ మందిరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి, సీనియర్ ఫోటోజర్నలిస్ట్ ఎం. వి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ ఫోటో ప్రదర్శన ఆంధ్ర విశ్వకళపరిషత్ హిందీ విభాగం సెమినార్ హాల్లో జరుగుతుంది అని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సుమారు 30మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొంటున్నారు అని సొసైటీ నిర్వహించే ఫోటోగ్రఫీ పై అవగాహనా సదస్సులు, ఫోటో షూట్స్ లో పాల్గొనాలన్న ఉత్సాహం ఉన్నాఫోటోగ్రాఫర్స్ కార్యదర్శి ఎం. వి. శ్రీనివాస రెడ్డి 9393909053 ని సంప్రదించి ఈ ఫోటో ప్రదర్శన లో పాల్గొనవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పి. ఎన్. షేత్,ఉపాధ్యక్షులు జగపతి రాజు, సభ్యులు కె ఎం కె రమేష్, బి.ఎన్ ప్రసాద్, వేణుగోపాల్ రావు, సన్నీ, పాల్గొన్నారు.

## సింగవరం రైతు భరోసా కేంద్రంలో ఎరువుల పంపిణీ

### మండల వ్యవసాయ అధికారి ఉమాదేవి

**కొయ్యూరు, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా కొయ్యూరు చీడిపాలెం పంచాయతీ సింగవరంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి ఉమాదేవి ఎరువులు పంపిణీ చేశారు. అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ రైతులు నారు వుడిచే ముందు ఎకరానికి 25 కేజీలు చొప్పున యూరియా వేయాలని ఉడుపు చేసిన తదుపరి 25 కేజీలు యూరియా వేయాలని సూచించారు.అలాగే వరి నాట్లు వేసేటప్పుడు నారు కొనలను తుంచి నాట్లు వేయాలని తద్వారా ఆకు ముడత తెగులును తెలిపారు.నారుమడి నుండి పంట కోతవరకూ శాస్త్రీయ పద్ధతిలో మెలకువలను పాటించాలని ఆమెకోరారు. ఈ సందర్భంగా రైతులకు 50కేజీల యూరియా బస్తా ధర 267 రూపాయలు మాత్రమేనని,ఈ ఎరువులు ప్రతీ రైతుభరోసా కేంద్రంలో సరఫరా చేస్తామని వ్యవసాయాధికారి ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,రైతు భరోసా సిబ్బంది ఉషా పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయు ఉద్యోగాలపై అవగాహనా సదస్సు

### -ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల నియామకపు పరీక్షలపై అవగాహనా అవసరం -సెటశ్రీ సిఇఓ బి.వి. ప్రసాదరావు

**శ్రీకాకుళం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అగ్నివీర్ వాయు ఉద్యోగాలపై అవగాహన యువతకు అవగాహన అవసరం అని సెటశ్రీ సిఇఓ బి.వి. ప్రసాదరావు అన్నారు. 17 సంవత్సరాల ఆరు నెలల నుండి 21 సంవత్సరాలలోపు యువతీ యువకులు అగ్ని వీర్ పథకంలో భాగంగా అగ్నివీర్ వాయిసేన లో జాయిన్ అయ్యే వారికోసం ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ అధికారులు, రిక్రూటింగ్ స్టేఫ్ కార్పొరేల్ ఎన్.సందీప్, దేవ్ కాంత్ మిశ్రా, డిఫెన్సె సివిలియన్ నర్సింగ్ యాదవ్ శ్రీకాకుళం చేరుకొని, ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐలలో యువతకు అవగాహన శిక్షణ శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెటశ్రీ సిఈఓ బి.వి. ప్రసాదరావు మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎయిర్ ఫోర్స్ నుండి రిక్రూటింగ్ ఆఫీసర్ యువతతో ముఖాముఖిగా యువతతో చర్చించడం జరిగిందని, ఇందులో వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేశారని, ఇటువంటి అవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. https://agnipathvayu.cdac.in ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ఆగస్టు నాలుగో తేదీలోపు చేసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమమును యువజన సర్వీసులు శాఖ సైట్ శ్రీ, జిల్లా ఉపాధి శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.సి.సి అధికారి పోలినాయుడు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె సుధా, టూరిజం ఆఫీసర్ నారాయణ రావు, ఎన్ వై కె యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది. శిక్షణా తరగతుల్లో భాగంగా ఆగస్టు 03, శనివారం గురజాడ గాయత్రి ఎడ్యుకేషనల్ సోసైటీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నరసన్నపేట, టెక్కలిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడునని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తల్లి పాలే పిల్లలకు సంజీవిని

**జి మాడుగుల, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో సువర్ణమ్మ పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జి.మాడుగుల మండలం చిన్నబందవీధి సెక్టార్ లో లక్ములు, బంధవీధి సెక్టార్ కె.కోడాపల్లిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల యొక్క ఆవశ్యకతను వివరించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్లు ఎస్.విజయలక్ష్మి, ఎస్.సత్యవతి, ఎం. లక్ష్మీ పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం..



**మధురవాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ భీమిలి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి ఆధ్వర్యంలో 7వ వార్డ్ స్వతంత్రనగర్ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు,తల్లులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వతంత్రనగర్ యు.పి.హెచ్.సి. డాక్టర్ పి.మానసలక్ష్మి మాట్లాడుతూ..తల్లిపాలు బిడ్డకు అమృతం అని,బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. బిడ్డరోగాల బారిన పడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. పుట్టినబిడ్డకు తల్లిపాలుపడితే బిడ్డతోపాటు తల్లికూడా ఆరోగ్యంగా ఉంటారని,పసి పిల్లలకుఅమృతం వంటి తల్లిపాలు అని వివరించారు. తల్లిపాలు వాటివిశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో 7రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యసిబ్బంది ర్యాలీలు నిర్వహించి గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ.లక్ష్మి, సచివాలయ మహిళా పోలీసులు ఎం లక్ష్మీరాధిక, లక్ష్మీపార్వతి,టీచర్లు అనుపమ, జ్యోష్న,ఏ.ఎన్.ఎం.లు కే.అలేఖ్య,బి.వరాహలమ్మ, వి.దేవుడమ్మ,ఆశ,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు శ్రేష్టమైనవి వెల కట్టలేనివి

### వైద్యాధికారి డా గోపాలకృష్ణ



**కొత్తవలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రామలింగాపురంలో హెల్త్, వెల్నెస్ సెంటర్ లోను, వీరభద్రపురం లోను గర్భిణీ లకు, బాలింతలకి తల్లి పాలు ఆవశ్యకత పై వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్. ఎల్. హెచ్. పి. లు ధనలక్ష్మి, అనూష ఆరోగ్య విద్య అందించారు. తల్లి పాలు వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వరకు : తల్లిపాలు తోనే సంపూర్ణ ఆరోగ్యం : తల్లి పాలు అమృతం తో సమానమని. వెల కట్టలేనివి. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు త్రాగించాలని, తల్లి పాలలో కొలో స్ట్రం అనే ప్రోటీన్ పదార్థం ఉంటుందని తెలిపారు. తల్లి పాలు బిడ్డ కి మంచి వ్యాధినిరోధ శక్తి కలిగిస్తాయని తెలిపారు. తల్లి పాలు బిడ్డ కి మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే త్రాగించాలని, 2సంవత్సరాలు వరకు ఇవ్వాలని తెలిపారు. తల్లి పాలు త్రాగడం వల్ల బిడ్డ కి శ్వాస కోశ వ్యాధులు,, స్కిన్ అల్లెర్జి లు, నీళ్ల విరోచనాలు వంటి సమస్యలు రావని తెలిపారు. తల్లి పాలు తాగించడం వల్ల తల్లి కి రొమ్ము క్యాన్సర్ లు, గర్భసయ క్యాన్సర్ లు రావని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ. ఎన్. ఎమ్స్ వరలక్ష్మి, సత్యవతి,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,అంగన్వాడీ వర్కర్స్ రమణమ్మ,నాగమణి,చెల్లయ్యమ్మ,పార్వతి, అశ వర్కర్స్ జ్యోతి, రాములమ్మ, వెంకట లక్ష్మి, ఎర్రమ్మ, గౌరీ,లు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ -సిబ్బంది సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ



**విజయనగరం క్రైమ్, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా ఎస్పీగా శ్రీ వకుల్ జిందాల్, ఆగస్టు 2న జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ గారు పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరు వ్యక్తిగతంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి తమ వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలు విన్నవించుకోగా, జిల్లా ఎస్పీ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీగారు సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్య పరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలను నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ సిఐ శ్రీ ఈ. నర్సింహమూర్తి పాల్గొన్నారు.

# ఉద్యోగాల్లో స్థానికుల సంఖ్యపై సర్వే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబద్కర్



**విజయనగరం బ్యూరో, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పరిశ్రమలు, వివిధ కర్మాగారాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో స్థానికుల సంఖ్యపై, వారం రోజుల్లో సర్వే నిర్వహించి, నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఉద్యోగాల్లో 75 శాతం స్థానికులకే ఇవ్వాలన్న నిబంధన ఎంతవరకు అమలు జరుగుతుందో నిర్ధారించి, ఈ నివేదికను దేశ అత్యున్నత న్యాయస్థానానికి అందజేయాల్సి ఉన్నందున వారం రోజుల్లో సర్వే పూర్తి చేయాలని సూచించారు. పరిశ్రమలు, కర్మాగారాల్లోని ఉద్యోగాల్లో స్థానికతపై వివిధ శాఖల అధికారులతో తన ఛాంబర్‌లో కలెక్టర్ అంబేద్కర్ శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న 196 కర్మాగారాల్లో ఉద్యోగుల సంఖ్యపై సర్వే చేయాలని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్‌ను, వివిధ పరిశ్రమల్లో ఉన్న ఉద్యోగుల సంఖ్యపై సర్వే చేయాలని జిల్లా పరిశ్రమల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయా పరిశ్రమలు, కర్మాగారాల ఉద్యోగుల వివరాలను సేకరించడమే కాకుండా, అక్కడక్కడా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే కొన్ని కర్మాగారాలను, పరిశ్రమలను తనఖీ చేయాలని కార్మిక శాఖాధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసి, నివేదికను సిద్ధం చేయాలని, వారిలో స్థానికుల సంఖ్యను తేల్చాలని కలెక్టర్ సూచించారు. కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ, ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ గణపతి, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గోవిందరావు, డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎం.మురళీమోహన్, డిసిఎల్ సుబ్రమణ్యం, పరిశ్రమలశాఖ డిడి నాగేశ్వర్రావు, ప్రభుత్వ ఐటిఐ కన్వీనర్ టివి గిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సహకార స్టోర్స్‌లో పనిచేసిన విశ్రాంతి ఉద్యోగుల బకాయిలు తక్షణమే చెల్లించాలి



**శ్రీకాకుళం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల సహకార స్టోర్స్ లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలని లేకుంటే పోరాటం చేపడతామని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సహకార స్టోర్స్ లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు గ్రాట్యుటీ, సెక్యూరిటీ డిపాజిట్, గ్రూప్ ఇన్సూరెన్సు, ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ శ్రీకాకుళంలో బొందిలీపురంలో ఉన్న సహకార కార్యాలయం వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ఉద్యోగులు ధర్నా చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంటు ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ స్టోర్స్ లో దశాబ్దాల తరబడి పనిచేసి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు అతి తక్కువ పెన్షన్ తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సొసైటి కోట్లాది రూపాయల ఆస్తులు కలిగియున్నదని, ఒక కోటి రూపాయలకు పైగా పన్ను చెల్లిస్తున్నా సెక్యూరిటీ డిపాజిట్, గ్రాట్యుటీ, బకాయిలు చెల్లించడం లేదని అన్నారు. పలుమార్లు స్టోర్స్ అధికారులను సహకార స్టోర్స్ లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులు కలిసి సమస్యలు విన్నవించినప్పటికీ బకాయిలు నేటికి చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు. రిటైర్మెంట్ చేసిన సమయంలోనే ఇవ్వవలసిన పూర్తిస్థాయి గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్సు. సెక్యూరిటీ డిపాజిట్, ప్రావిడెంట్ ఫండ్ లను రిటైర్మెంట్ చేసి సంవత్సరాలు దాటుతున్నా దీర్ఘకాలంగా పెండింగ్ పెట్టడంతో రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల జీవనం కష్టంగా ఉందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధర్నా అనంతరం సహకార స్టోర్స్ మేనేజర్ జి.లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, నగర కన్వీనర్ ఆర్. ప్రకాష్, ఆల్ పెన్షనర్స్ %డ% రిటైరేడ్ పెర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి. పార్వతీశం , సి.హెచ్.సూర్యనారాయణ, పి.గోపాలరావు, జి.సూర్యారావు, ఆర్.అప్పారావు, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకం

### -ప్రతీ విద్యార్థికి సమాజాంపై అవగాహన ఉండాలి -న్యూ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ పోలుమహంతి.శ్రీకాంత్ -జేసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు



**శ్రీకాకుళం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రతీ పాఠశాల విద్యార్థులకు వ్యక్తత్వ వికాసంపై అవగాహన కల్పించి, సరైన మార్గంలో నడిపించటమే ముఖ్య ఉద్దేశమని జేసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక పీ.ఎన్ కాలనీ న్యూ సెంట్రల్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పాటశాల డైరెక్టర్ పోలుమహంతి.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, ప్రతీ విద్యార్థికి సమాజాంపై చిన్ననాటి నుండే అవగాహన ఉండాలన్నారు. అందులోనూ ట్రైనింగ్ ఓరియంటెడ్ సంస్థైన జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవగాహన జరగటం ఆనందదాయకమన్నారు. అనంతరం జోన్ ట్రైనర్ జేసీ సంతోష్ దూసి, విద్యార్థినీ, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలుపై అవగాహన కల్పించారు. సమాజంలో ఎలా ఉండాలి, తల్లితండ్రులను, గురువులను, పెద్దలను ఎలా గౌరవించాలో తెలియజేస్తూ మాతృమూర్తులు, గురువుల యెక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో భాగంగా రోజు వసతి దినచర్యను, పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, సమాజ సేవలో ముందుకెలా వెళ్ళాలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కళాశాలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జేసీఐ ప్రశంసాపత్రాలను జేసీఐ సభ్యులు అందించారు. జేసీఐ గ్రీన్ సిటీ పూర్వపు అధ్యక్షురాలు మణిశర్మ విద్యార్థులను, పాఠశాలను ఉద్దేశించి మాట్లాడిన వైనం అందరినీ ఆకట్టుకుంది.

పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్, ట్రైనర్ దూసి సంతోష్, అధ్యక్షులు కూన.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ, మని శర్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అందరినీ గౌరవిస్తూ జ్ఞాపికలతో సత్కరించి మంచి కార్యక్రమాలతో ముందుకెళ్లాలని ఆకాంసించారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బి.మధు, సభ్యులు కిల్లి.శేఖర్, మనీష్ , పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ దొంగలు వస్తున్నారు జాగ్రత్త

### -ఆనందపురం మండలంలో బైక్ కుల దొంగలుహాల్ చల్ -ఆనందపురం మండలంలో సొంవిశాలాంధ్ర ఆనందపురం -బాబోయ్ బైక్ దొంగలు -మండలంలో హాల్ చల్ చేస్తున్న బైక్ దొంగల ముఠా

**ఆనందపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో శొంఠ్యం పంచాయితీ లో గొంతువానిపాలెం గ్రామం,మరియు ఎంజీఆర్ పురం వద్ద రెండు రోజుల క్రితం బైక్ కులదొంగతనాలు జరిగాయని ద్విచక్ర వాహన యజమానులు ,దారులు వాపోతున్నారు ఇంటిలో పార్కింగ్ చేసుకున్న ,ఖరీదైన ద్విచక్ర వాహనాలనె టార్గెట్ గా చేసుకొని రాత్రి సమయంలో సుమారు11:00 సమయంలో ఈ దొంగతనాలు చేస్తున్నట్లు స్థానికులు ,తెలియజేశారు ,యమహా,ఆర్ 15, ,మరియు పల్సర్ బైక్, లను దొంగలు మాయం చేస్తున్నారని తెలుస్తుంది. బాధితులు అనందపురం పోలీస్ స్టేషన్లో రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది అప్రమత్తమైన పోలీస్,యంత్రాంగం అధికారులు దొంగలను గుర్తించేవిధంగా ముమ్మరగా ప్రయత్నాలు చేస్తున్నారు, సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని గుర్తించే పనిలో ,పోలీసులు,విశ్వ ప్రయత్నాలు ,చేస్తున్నారు అయితే పెందుర్తి వైపు నుండి ముగ్గురు ఒకే బైక్ పై వచ్చి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సమాచారం, ఏదేమైనా సరే బైకు దొంగల విషయంలో పోలీసులకు సరైన సవాళ్లే ముందుందని తెలుస్తుంది. ఎలాగైనా దొంగల్ని పట్టుకొని వాహనాలను ,బాధితులకి ఇప్పించే పనులో ఆనందపురంపోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు

### రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రికార్డులకు

# పటిష్ట భద్రత కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు



**విజయనగరం బ్యూరో, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాల యాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆదేశించారు. ఆయా కార్యాలయాలకు అగ్నిప్ర మాదాల నుం చి రక్షణ కల్పిం చే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పరిచేందుకు మూడు రోజుల్లో తగు సూచనలతో నివేదించాలని అగ్నిమాపక దళ అధికారులను ఆదేశిం చారు. అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్ మెన్‌లను నియమించాలన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్, ఫైర్ ఆఫీసర్ తదితరులతో సమీక్షించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్ర మాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలను విద్యుత్ శాఖ సూచించాలని కోరా రు. సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ ఏ.వి.కుమారి, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఇ. లక్ష్మణరావు, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారును అభినందించిన పిల్లా



**విజయనగరం రూరల్, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** విజయనగరం మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కూర్మనాథంను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లా విజయకుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## పలు అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**భీమునిపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్థానిక అప్పికొండ వీధి అంగన్వాడీ సెంటర్‌లో కార్యకర్త ఎం. వి. రమకుమారి ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు జరిగాయి. అలాగే భీమిలి ఎగువపేట మెర్జింగ్ అంగన్వాడీ సెంటర్ లో కూడా జరిగాయి. ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె .ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. తల్లి పాల ప్రాధాన్యతను వివరించారు. తల్లులకు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రి పాలు పట్టాలని, ఇదే బిడ్డ కు తొలి టీకాలు అని అన్నారు. ఆరు నెలల వరకు తల్లి పాలుపట్టాలని, తర్వాత అదనపు ఆహారం తో పాటు రెండు ఏళ్ళ వరకు తల్లి పాలు పట్టాలని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్ఞాన జ్యోతి ఫ్రెషర్స్ డే



**నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే ఉత్సవాన్ని స్థానిక ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞాన జ్యోతి విద్యాసంస్థల యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో అకుంఠిక దీక్షతో ముందుకు సాగాలని, భావి జీవితానికి ఇంటర్మీడియట్ విద్యపునాది అని గ్రహించి ప్రతి విద్యార్థిచదువుతోపాటు మానవతా విలువలను వృద్ధి చేసుకోవాలని, సమాజానికి తమ వంతు సహకారాన్ని అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగాలక్ష్యాలను సాధించాలనిఅందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు . అనంతరము విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్, కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం సూపర్ వైజర్‌లు నూకాలమ్మ, రజిని దుర్గ వెల్లడి



**వంగర, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడు వంగర మండలంలోని మగ్గూరు, మద్దువలస, వంగర ఎం.సీతారాంపురం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి పాలు వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను సెక్టార్ సూపర్ వైజర్ లు రజని దుర్గ, సీహెచ్ నూకాలమ్మలు పాల్గొని ప్రసంగించారు. తల్లిపాలు ఆవశ్యకత పై తల్లులు,గర్భిణీలు తదితరులకు సూచనలు చేశారు. తల్లిపాలు బిడ్డకు దివ్య ఔషధమని, అమృతంతో సమానం అని వారు సూచించారు.ప్రసవించిన బాలింతలు బిడ్డలకు గంటలోపు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పని సరిగా త్రాగించాలని కోరారు. త్రాగిస్తే పుట్టే బిడ్డకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, ముర్రిపాలు ఔషధంగా పని చేస్తావని వారు పేర్కొన్నారు. బిడ్డపుట్టినరోజు నుండి క్రమం తప్పకుండా ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు త్రాగించాలని వివరించారు.అలా బిడ్డకు పాలు తాగించినందువలన తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాలు శిశువులకు సులభంగా జీర్ణం కానున్నాయని,ఈ పాలు వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని,అంటువ్యాధులు తదితర వ్యాధుల నుండి రాకుండా కాపాడుతాయన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డ కు అమృతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారుతల్లిపాలు బిడ్డను అన్ని విధాలుగా రక్షిస్తుందని, బిడ్డకి తల్లి పాలు ఇచ్చినందువలన తల్లి బిడ్డలు బంధాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ముందుగా తల్లిపాలు వారోత్సవాల పై గ్రామాల్లో ర్యాలీలు జరిపారు. . ఈ కార్యక్రమంలో మగ్గూరు టు,త్రీ సెంటర్లు, మద్దువలస, ఎం సీతారాం పురం అంగన్వాడీ కార్యకర్తలు సీ హెచ్ అప్పల నరసమ్మ,బి.కళావతి,షావుకారి మీనాకుమారి, అనసూయ,సునీత,తిరుపతమ్మ,నాగమణి,జయలక్ష్మి విజయ,సీత, పార్వతి, ఈశ్వర మ్మ,ఆదిలక్ష్మి, సుందరమ్మ, శశికళ, కుమారీ, పి.వెంకటరత్నం తవిటమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు హాజరయ్యారు.

## అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు



**గాజువాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పసిపిల్లలకు తల్లిపాలే ఆరోగ్యమని డాక్టర్ రమేష్ బాబు అన్నారు. తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7 వరకు జరుగుతున్నాయి అందులో భాగంగా అయ్యన్నపాలెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే మురిపాలు పట్టాలని అదే బిడ్డకు తొలి టీకా అని అన్నారు. పిల్లలకు మంచి పౌష్టికాహారంతో పాటుగా తల్లిపాలను రెండు సంవత్సరాల వరకు పట్టాలని అంటూ తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తనకాల సత్యనారాయణ, ఎం ఈ ఓ శ్రీనివాసరావు, రమణాజీ, ఏ డబ్ల్యు డబ్ల్యు వేణు, హెచ్.వి జగదాంబ, ఏఎన్ఎం అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నేతలు



**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని జీవీఎంసీ 12వ వార్డు కార్పొరేటర్ అక్క రమా నిరోహిణి రామన్, భీమిలి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు మంగరాజు ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వైయస్ జగన్ కలిసిన పైల

### పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థికి తమ పూర్తి మద్దతు పైల ప్రకటన



**పరవాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తమ పార్టీ అధిష్టానం ప్రకటించిన విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే ఎమ్మెల్సీ అభ్యర్థికి తామంతా పూర్తిగా మద్దతునిస్తామని రాష్ట్ర వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు పెందుర్తి నియోజకవర్గం లో పలు విషయాలపై జగన్ తో చర్చించారు. అనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా వైయస్ఆర్సీపీ నాయకులతో క్యాంప్ ఆఫీస్‌లో సమావేశం లో ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత బొత్స సత్యనారాయణ ని వైయస్ జగన్ ఎంపిక చేశారు.,రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వైయస్ జగన్ పలు సూచనలు చేశారు. పెందుర్తి నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లవేళలా పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు ప్రజలకు అందుబాటులో ఉంటూ 2029 సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మాట ఇచ్చారని పైలా శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## పెరట్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు



**దేవరాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** దేవరాపల్లికి చెందిన అల్లు సత్యమూర్తి పెరట్లో డ్రాగన్ ఫ్రూట్ పెంచుతున్నారు ఒకప్పుడు ఇతర దేశాల నుంచి దిగుబడయ్య ఈ డ్రాగన్ ఫ్రూట్ ను మండలంలో సాగు చేపట్టారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఈ ఫ్రూట్ కి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వ్యవసాయ భూముల్లో కాకుండా ఇంటి పెరట్లో ఈ ఫ్రూట్ ని సాగు చేసే వీలుంటుందని సత్యమూర్తి తెలిపారు. సత్యమూర్తి ఇంటి పెరట్లో పెంచిన మొక్కకు సుమారుగా 50 కి పైగా కాయలు వచ్చాయి. మార్కెట్లో ఒక్కో ఫ్రూట్ కి 50 నుంచి 100 రూపాయలు వరకు ధర పలుకుతుంది.

### నక్కపల్లి నాయకులతో

## మాజీ మంత్రి బొత్స సమావేశం



**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వైసిపి ఉత్తరాంధ్ర నాయకుడు బొత్స సత్యనారాయణ నక్కపల్లి లో ఆ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం నక్కపాలి వైకాపా కార్యాలయానికి మరో మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు,చోడవరం మాజీ ఎమ్మెల్యే ధర్మ శ్రీ తో కలిసి, వైసిపి నాయకుడు వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, ఈశ్వర రావు తో బొత్స చర్చించారు. నక్కపల్లి మండలంలో ఎంపీటీసీలు ఎంతమంది ఉన్నారనే దానిపై రామకృష్ణ వివరించారు. ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి గెలుపు కొరకు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీసం రాజు,వైకాపా నాయకులు తళ్ళ భార్గవ్,రోకళ్ళ శ్రీను,ఎల్లేటి సత్యనారాయణ,అల్లాడ కొండ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డలకు ఆయురారోగ్యాలు

### -సీడీపీవో ప్రభావతి -అంగన్వాడీల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**అనకాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తల్లిపాలతోనే బిడ్డలకు ఆయురారోగ్యాలు కలుగుతాయని ఐసీడీఎస్ అనకాపల్లి సీడీపీఓ ప్రభావతి అన్నారు. అనకాపల్లి మండలంలోని కొత్తూరు, రామాపురం, ముత్రాసికాలని, పిసినికాడ, తుమ్మపాల - 2, 5 సచివాలయాల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీవో ప్రభావతి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల వయస్సు వచ్చేవరకు బిడ్డకు తల్లులు తల్లిపాలనే ఇవ్వాలని, అలా ఇవ్వడం వలన బిడ్డలకు, తల్లులకు కూడా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత కోసం, తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, బాలింతలకు ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల



వయస్సు వచ్చేవరకు పిల్లలకు తల్లులు అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న బలామృతం అలవాటు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శశికళ, సూపర్‌వైజర్ కృష్ణవేణి, మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శిలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఆయా అంగన్వాడీ పరిధిలోని తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి : సీఐ శ్రీనివాస్



**గాజువాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ అన్నారు. దువ్వాడ ట్రాఫిక్ , స్టీల్ ప్లాంట్ పోలీసులు ఆధ్వర్యంలో డిపాల్ స్కూల్లో స్టీల్ ప్లాంట్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లుకు, విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డుపై ప్రయాణం చేసినప్పుడు వివిధ అంశాలు పై విద్యార్థులుకు పలు సూచనలు చేసారు. అదేవిధంగా రోడ్లపై నడిచేటప్పుడు రోడ్ల కి ఇరువైపులా చూసి నడవాలని పిల్లలకు సూచించారు. ప్రతి విద్యార్థి ఇంటిలో తల్లిదండ్రులుకు ట్రాఫిక్ నియమాలు తెలియజేసి, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా పలు జాగ్రత్తలు చెప్పాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ బండి నడపరాదని ఈ మధ్య కాలంలో జరిగిన అనేక ప్రమాదాలలో అనేక మంది మృతి చెందడానికి ప్రధాన కారణం అతి వేగం హెల్మెట్ ధరించకపోవడం అని స్పష్టం చేసారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల కోసం వెనుక వస్తున్నా వాహనాలను చూడకుండా సైడ్ కి తీయడం ప్రమాదాలకు దారితీస్తుందని ఆటోలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల నివారణకు సంబంధించి గోడ పత్రికను అవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో డి పాల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్టీల్ ప్లాంట్, దువ్వాడ ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిలో రాంకీ ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**పరవాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మసిటీ సహకారంతో తాడి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షల సిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ అవగాహన, ఉచిత స్క్రీనింగ్ టెస్టులు చేశారు. కార్యక్రమాన్ని జీవీఎంసీ నాయకులు పరవాడ మండల మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీపీ నీల బాబు మాట్లాడుతూ విశాఖపట్నం శివారు గ్రామాలు అభివృద్ధి చెందటంతో పాటు క్యాన్సర్ కూడా వేగంగా వ్యాప్తి చెందుతుందని దీనిని ముందస్తుగా గుర్తించినప్పుడే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎన్ సుధా నందన్ మాట్లాడుతూ క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేసుకోవడానికి యువత ముందుకు రావడం లేదని, దీనిపై రాంకీ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవగాహన కల్పించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి అప్పారావు, స్థానిక నాయకులు జి. అచ్చిబాబు, కోమటి సూరిబాబు, ఎం



ఎస్ ఎం ఈ డైరెక్టర్ నదియా పాల్గొన్నారు. తాడి పంచాయితీ నుండి ఈ శిబిరంలో 80 మంది స్త్రీ , పురుషులు పరీక్షలు చేయించుకున్నారు. తమ పంచాయితీ పరిధి లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం పట్ల తాడి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# గురుదేవా సేవలు మరువలేనివి

### -ఎంతోమంది దివ్యాంగులకు చేయూతనిచ్చిన గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ -జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీసెక్రటరీ కె విజయ కళ్యాణి

**కొత్తవలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగులకు చేస్తున్న సేవలు అమోఘమని విజయనగరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి. జిల్లా లీగల్ సర్వే అథారిటీ సెక్రటరీ కే విజయ కళ్యాణి అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మంగళ పాలెం గ్రామంలో గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వీర్కో ఫౌండేషన్ వారి సహాయంతో దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ కారణాలతో కాళ్లు చేతులు పోగొట్టుకొని అవిటి వారు అయిన వారికి గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత 24 సంవత్సరాలుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలను మరువలేను అని ఆయనను అభినందించక తప్పదని ఏమన్నారు ముఖ్యంగా దివ్యాంగులకు అవసరమయ్యే సదరన్ సర్టిఫికెట్. ఇతర న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ కార్యాలయానికి వచ్చి నేరుగా కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చు అని దివ్యాంగులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా



గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించి దివ్యాంగుల కోసం తయారవుతున్న కాళ్లు చేతులు పరికరాలను పరిశీలించి గురుదేవ హాస్పిటల్ కూడా సందర్శించారు అనంతరం వీర్కో ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సుమారు 150 మంది పైగా దివ్యాంగులకు ఉచితంగా కాళ్లు.చేతులు.వినికిడి యంత్రాలు. బ్లైంటిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీర్కో ఫౌండేషన్ జిఎం టి ప్రవీణ. గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు. వైస్ చైర్మన్ డాక్టర్ ఫణీంద్ర. గురుదేవ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యాశాఖ అధికారిపై విచారణ



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ అధికారి (1)ఎన్ నాగభూషణ రావుపై వచ్చిన అవినీతి ఆరో పణలపై శుక్రవారం స్థానిక ఎం ఆర్ సి భవనంలో డిప్యూటీ డి ఈ వో పి కృష్ణమూర్తి విచారణ చేపట్టారు. ఎంఈఓ అవినీతికి పాల్పడుతు న్నారని పేర్కొంటూ యూటీఎఫ్ జిల్లాశాఖ

### -ఎంఆర్‌సిలో విచారణ చేపట్టిన డిప్యూటీ డిఈఓ -ఎంఈవో పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన యుటిఎఫ్ నాయకులు

తరపున ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు, ఆర్ జె డికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు టి రమేష్, ఎస్ మురళీమోహనరావులు మాట్లా డుతూ ఎం ఈ ఓ ప్రతి పనికి ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎస్ ఎం ఎస్ (గ్రాండ్స్, నాడు-నేడు పనులలో అక్రమ వసూలు చేశారని, మెడికల్ బిల్స్ , తదితర వాటికి సంబంధించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని చెప్పారు. ఇందుకు సంబంధించి విచారణ అధికారి మరియు డిప్యూటీ డి ఈ వో కు ఆధారాలు సమర్పించామని పేర్కొ న్నారు. ఈమేరకు ఎంఈఓను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

### సూపర్ వైజర్‌లు నూకాలమ్మ, రజిని దుర్గ వెల్లడి

**వంగర, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడు వంగర మండలంలోని మగ్గూరు, మడ్డువలస, వంగర ఎం.సీతారాంపురం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి పాలు వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను సెక్టార్ సూపర్ వైజర్ లు రజని దుర్గ, సీహెచ్ నూకాలమ్మలు పాల్గొని ప్రసంగించారు. తల్లిపాలు ఆవశ్యకత పై తల్లులు,గర్భిణీలు తదితరులకు సూచనలు చేశారు. తల్లిపాలు బిడ్డకు దివ్య ఔషధమని, అమృతంతో సమానం అని వారు సూచించారు. ప్రసవించిన బాలింతలు బిడ్డలకు గంటలోపు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పని సరిగా త్రాగించాలని కోరారు. త్రాగిస్తే పుట్టే బిడ్డకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, ముర్రిపాలు ఔషధంగా పని చేస్తావని వారు పేర్కొన్నారు. బిడ్డ పుట్టినరోజు నుండి క్రమం తప్పకుండా ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు త్రాగించాలని వివరించారు. అలా బిడ్డకు పాలు తాగించినందువలన తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాలు శిశువులకు సులభంగా జీర్ణం కానున్నా యని, ఈ పాలు వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని,అంటువ్యాధులు తదితర వ్యాధుల నుండి రాకుండా కాపాడుతాయన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డ కు అమృతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ



ఆహారమన్నారుతల్లిపాలు బిడ్డను అన్ని విధాలుగా రక్షిస్తుందని, బిడ్డకి తల్లి పాలు ఇచ్చినందువలన తల్లి బిడ్డలు బంధాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ముందుగా తల్లిపాలు వారోత్సవాల పై గ్రామాల్లో ర్యాలీలు జరిపారు. ఈ కార్యక్రమంలో మగ్గూరు టు,త్రీ సెంటర్లు, మడ్డువలస, ఎం సీతారాం పురం అంగన్వాడీ కార్యకర్తలు సీ హెచ్ అప్పల నరసమ్మ, బి.కళావతి, షావుకారి మీనాకు మారి, అనసూయ, సునీత,తిరుపతమ్మ, నాగమణి, జయలక్ష్మి విజయ, సీత, పార్వతి, ఈశ్వర మ్మ, ఆదిలక్ష్మి, సుందరమ్మ, శశికళ, కుమారీ, పి.వెంకటరత్నం తవిటమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు హాజరయ్యారు.

### గంజాయితో పట్టుబడిన

## నిందితులను ఎస్పీ ముందు హాజరు

### ఎస్సై ధనుంజయనాయుడు




**రావికమతం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** గంజాయితో పట్టుబడిన నిందితుడును శుక్రవారం ఎస్పీ ముందు హాజరపరచమని ఎస్సై ధనంజయుడు తెలిపారు. జి.మాడుగుల నుంచి విజయవాడ గంజాయి తరలిస్తున్న ప్యాసింజర్ వేను మండలంలో కవ్వగుంట వద్ద గురువారం పట్టుబడిందన్నారు . ఈ అక్రమ రవాణాలో నలుగురు వ్యక్తులు భాగస్వాములు కాగా ఒకరు మాత్రమే పట్టుపడ్డారని. చెప్పారు. పరారైన వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా గంజాయి తో పాటు నిందితుడును ఎస్పీ కార్యాలయంలో అప్పగించాలన్న ఆదేశాల మేరకు గంజాయి తో పాటు నిందితుడు ను ఎస్పీ ఆఫీసుకు శుక్రవారం అప్పగించమన్నారు.

## భీమిలి డైట్‌లో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**భీమునిపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** భారతమాత శిగలో మల్లెల గులాబీ హారం వంటి జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య చిరస్మరణీయులని డైట్ సీనియర్ అధ్యాపకులు జి.జి. ఎస్. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం డైట్లో పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య తెలుగువారు కావడం ఆర్మీలో పనిచేసే ధైర్యశాలిగా విందుకెక్కడం ఆయన రూపొందించిన జాతీయ జెండాను మహాత్మా గాంధీ ప్రశంసించడం అత్యంత గొప్ప విషయాలని అన్నారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి అధ్యాపకులు చాత్రోపాధ్యాయులు నివాళి అర్పించారు. ఛాత్రోపాధ్యాయులు పింగళి వెంకయ్యను కీర్తిస్తూ జాతీయ జెండా కు జేజేలు పలుకుతూ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎల్. సుధాకర్, అధ్యాపకులు సి.ఏ. సోమయాజులు, ఎం మహాలక్ష్మి, జై, మాధవి, పి. హరిణి, గొట్టేటి రవి తదితరులు పాల్గొన్నారు.

### శస్త్ర చికిత్స ద్వారా కణితి తొలగించిన

## డాక్టర్ కేకేవిఎ నారాయణరావు



**అనకాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలో ఉన్న కళ్యాణి నర్సింగ్ హెూమ్ లో అరుదైన శస్త్రచికిత్సను శుక్రవారం నిర్వహించారు. వెదుర్ల సంజీవి అనే 41 ఏళ్ల వయసు కలిగిన మహిళ ఇటీవల అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిందని, పేగులకు అతుక్కుపోయి ఉన్న కణితిని గుర్తించి శాస్త్రచికిత్స నిర్వహించి తొలగించామని డాక్టర్ నారాయణరావు అన్నారు. దీంతో ఆమె ప్రాణాపాయం నుండి కోలుకుందని, ఆపరేషన్ విజయవంతం చేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారని అన్నారు. అనంతరం డాక్టర్ నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ మందులతో తగ్గుతుందని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ పరిస్థితికి వచ్చిందని ఇటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఎవరు నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే వైద్యున్ని సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయ స్కరం




**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** గీతం ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సె స్ అండ్ రీసె ర్చ్ ఆధ్వర్యం లోని పెద జాల రిపేటలో గల అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంట ర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్) కార్యక్రమాన్ని గురువారం ని ర్వహించారు. ఈ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని. సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రానికి చెంది న సుమారు 20 మంది ప్రసవ, బాలింతలు ఈ కార్య క్రమానికి హాజ రయ్యారు. ఈ సమావేశంలో పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గేష్మాంజలి మాట్లాడుతూ ప్రపంచ తల్లి పాల వారోత్స వాల ప్రాము ఖ్యతను వివ రించారు. తల్లి పాల వల్ల బిడ్డ లకు జరిగే ప్రయోజనాలను ఆమె వివ రించారు. తల్లి పాల ప్రాము ఖ్యతను తెలి యజేస్తూ పీడి యాట్రిక్స్ విభా గంలోని సీని యర్ రెసిడెం ట్స్ రోల్ ప్లే చేశారు. ప్రస వం అయిన వెంటనే తల్లి పాలను శిశు వుకు పట్టించ డం వల్ల ఇన్‌ఫె క్షన్ల బారిన పడకుండా శిశువుకు రక్ష ణ లభిస్తుం దని అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఎంవీవీ మురళీమోహన్ వివరించా రు. తక్షణమే ఇచ్చే కొలొస్ట్ర మ్‌లో చాలా పోషకాలు మరియు యాంటీబాడీలు నవజాత శిశువును అంటువ్యాధులు మరియు వ్యాధుల నుం డి కాపాడతా యని చెప్పా రు. బిడ్డకు ఆరు నెలల పాటు మాత్ర మే తల్లిపాలు తప్పని సరిగా అందాలని ఆయన నొక్కి వక్కనించారు. చంటి బిడ్డలు కలిగిన ప్రతి తల్లి ఈ వారోత్సవాల ప్రాధాన్యతను గుర్తించాలని చెప్పారు. అలాగే తల్లిపా లు ఇవ్వడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ నుంచి రక్షణ లభి స్తుందని, ఇది తల్లికి గర్భనిరో ధకంగా కూడా సహాయపడుతుందని ఆయ న వివరించా రు. డాక్టర్ లలితా వాద్వా ప్రొఫెసర్ మరి యు పీడియా ట్రిక్స్ విభాగం అధిపతి ఈ సమావేశంలో పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేశా రు. ఈ సమావే శంలో డాక్టర్ సుచిత్ర మరి యు డాక్టర్ సరిష్మ అసోసి యేట్ ప్రొఫెసర్లు డాక్టర్ మానస, ఎస్కే పెద్ద జాలరిపే ట అర్బన్ హె ల్త్ ట్రైనింగ్ సెంటర్ చెల్లయమ్మ అంగన్ వాడీ టీచర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాంప్లిమెంట్ల పంపిణీతో సమావేశం ముగిసింది.

### విజయానందపురం గ్రామంలో

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**పద్మనాభం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలో విజయానందపురం గ్రామంలో గడ్డి మందు తాగి వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు ఎ.ఎస్.ఐ.నక్కా శ్రీనివాసరావు చెప్పారు. ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాల ప్రకారం విజయానందపురం గ్రామానికి చెందిన పాలెపు అప్పలరాజు(56) ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అయితే చాలా కాలం నుండి ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలయ వెంటాడడంతో ఈ నెల ఒకటవ తేదీన గడ్డిమందు తాగాడు. దీంతో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అప్పలరాజు శుక్రవారం మృతి చెందినట్లు ఎ.ఎస్.ఐ.శ్రీనివాసరావు చెప్పారు. మృతుడుకి భార్య ,ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు చెప్పారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

### 3వ పట్టణ ట్రాఫిక్ ఎ.ఆర్ ఎస్. ఐ ఖాదర్ భాష



**మద్రిపాలెం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ మరియు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వారి ఉత్తర్వుల ప్రకారం మూడవ పట్టణ ట్రాఫిక్ సి.ఐ అమ్మినాయుడు ఆధ్వర్యంలో మూడవ పట్టణ ట్రాఫిక్ . ఎ.ఆర్ ఏస్.ఐ. ఏమ్.డి.ఖాదర్ భాషా సిరిపురం కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపిన ద్విచక్ర వాహన దారులకు మరియు యూనిఫాం ధరించకుండా ఆటో నడిపిన ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ జరిపి అందులో భాగంగా కొత్తగా అమలు చేసిన చల్లన్ల గురించి వివరించారు.

## గరుగుబిల్లిలో తల్లిపాలు వారోత్సవాలుపై ర్యాలీ

### -ఏ ఎన్ ఎం శ్రీదేవి, పి కృష్ణవేణి, ఆర్ పద్మ, ఎం స్వాతి, ఆధ్వర్యంలో ర్యాలీ
### -తల్లిపాలు వారోత్సవాల ఆవశ్య కతను తెలియజేస్తూ ర్యాలీ



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగ న్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా తల్లిపాలు వారోత్సవాల ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈసం దర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారపురెడ్డి జగదీష్, మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని బిడ్డకు అనారోగ్యాల నుండి దూరం చేస్తుందన్నారు. ఏ ఎన్ ఎం బొత్స శ్రీదేవి మాట్లాడుతూ తల్లిపాలుతో శిశు మరణాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాద కరమైన వ్యాధుల నుండి రక్షిస్తుం దని తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గొర్లి భవాని, నందివాడ శ్రీకాంత్, అంగన్వాడి వర్కర్ లు పల్ల కృష్ణవేణి, రౌతు పద్మ, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలను మించిన ఔషధం లేదు



**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రపంచ తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా బంగారమ్మపేట,నక్కపల్లి అంగన్ వాడి కేంద్రంలో బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ కె.లలిత తెలిపారు. ఈ సందర్భంగా నక్కపల్లి వీవర్స్ కాలనీ కేంద్ర పరిధిలో ఉండే బాలింత గృహ దర్శనం చేస్తూ వారికి తల్లిపాల ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిరోజు తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్య సూత్రాలు వివరించారు. బంగారమ్మపేట అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించామని అంగన్ వాది కార్యకర్త తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఎస్ సూపర్వైజర్స్ సౌజన్య, తులసి,కనకదుర్గ తో పాటు మెడికల్ ఆఫీసర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావుపల్లిలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు

### -పాల్గొన్న ఎంపీడీవో సూర్యనా రాయణ, సర్పంచ్ మహేష్‌లు
### -ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమంను నిర్వహిం చారు. ఈసందర్భంగా గర్భిణీలకు, గాజులు, జాకెట్ ముక్కలు, పళ్ళు, స్వీట్లు, అంద జేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లా డుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సంబంధించి పోషకాహార లోపం మరియు రక్తహీనతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారంను అందించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, అంగ న్వాడి వర్కర్లు మద్రాపు సావిత్రి, చింతల అరుణకుమారి, సంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు- శుభ పరిణామం



**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు శుభ పరిణామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. నక్కపల్లిలో బాబూ జగ్జీవన్ రావు విగ్రహాన్నికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేసారు.ముందుగా ప్రధాని మోది,ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పు తో సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చే విషయంలో గాని అందరికీ న్యాయం జరిగేలా ప్రయత్నాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబులు ఇలాంటి వ్యక్తి నేతృత్వంలో ఈ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతో సంతోషదాయమని అన్నారు. ఈ ప్రభుత్వం అందరిది. మీ అందరివాడిగా ఉంటా అని ప్రధాని మోదీ రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మందకృష్ణ లాంటి వ్యక్తులు పోరాట ఫలితంగా ఈనాడు వర్గీకరణకు న్యాయం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పి.నానాజీ,కోసూరి శ్రీను,కొరిమిల్లి శేఖర్(మాస్టర్),నెల్లిపూడి సర్పంచ్ శంకర్రావు,ఉపసర్పంచ్ గబ్బర్ సింగ్,సతీష్ తదితరులు ఉన్నారు.

## ఎట్టకేలకు దివ్యాంగ బాలికకు పెన్షన్ మంజూరు

**రావికమతం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పుట్టుకతోనే మూగ, చెముడు,కదల లేని స్థితిలో మంచానికే పరిమితమైన దివ్యాంగ బాలికకు ఎట్టకేలకు 15 వేల రూపాయలు పెన్షన్ మంజూరు అయ్యింది. గుడ్డిప గ్రామానికి చెందిన మలిచేట్ల విగ్నేశ్వరి 11 కు నోట మాట రాదు, నడవలేదు, తినలేదు ద్రవపదార్థం మాత్రమే తీసుకుంటూ జీవిస్తుంది. ఈమెకు పెన్షన్ కోసం తల్లిదండ్రులు గత కొంతకాలంగా దరఖాస్తులు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాలతో తిరస్కరించబడుతుంది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఏఎన్ఎం షేక్ రంజాన్ ఈ బాలికకు పక్షవాతం కారణంగా కదలలేని స్థితిలో ఉందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్ళింది. బాలిక దినవస్థ ను గుర్తించిన వైద్యాధికారి శ్రీనివాస్ తదుపరి చర్యలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ధ్రువీకణాలు , వైద్యాధికారి సిఫార్సు పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విగ్నేశ్వరి పెన్షన్ పొందడానికి అర్హురాలు అని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు . ఈ మేరకు మంజూరైన 15వేల రూపాయలు



పెన్షన్ గ్రామ పెద్దలు, ఏఎన్ఎం, ఆశ సమక్షంలో విగ్నేశ్వరి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్లా నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఆ ముగ్గిరిలో ఆ ఒక్కరికే




### -టిడిపి కేడరుకు సంకేతాలు వచ్చేసాయి
### -వైయస్సార్‌లో దక్కనిది- టిడిపి లో దక్కే అవకాశం
### -మోకాలడ్డుతున్న మరో మండల నాయకుడు

**మెరకముడిదాం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవులు భర్తీ కి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఇందులో భాగంగానే మెరకముడిదాం మండల బైరిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా," కలిసొచ్చే కాలం వస్తే నడచి వచ్చే కొడుకు పుడతాడు" అంటే ఇదే నేమో! వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో ఆ నేతకు దక్కని పదవి టిడిపి లో దక్కే సంకేతాల కనబడు తుండంతో ఆ నేత వర్గం మంచి జోష్ లో ఉంది. మెరకముడిదాం మండలం బైరిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తీ విషయం ఇప్పుడు మండలం లో ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా, ఇదే చర్చనీయాంశం గా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగా టిడిపి లోకి వచ్చిన ఒక మాజీ మండల అధ్యక్షుడు కుటుంబంలోని వారిని ఈ నామినేటడ్ పదవి వరించే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. ఏమి జరిగిందో ఏమో కానీ,ఇంతవరకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవప్రదమైన పదవిని ఆశించిన ఆయనకు ఒక్క సారిగా రెండు మండలాలు పరిధిలో ఉన్న, భైరిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ గిరి పై మనసు పడినట్లు తెలుస్తోంది.ఇలా మనసు పడిందో,లేదో అలా పైరవీలు మొదలు పెట్టేసాడు. ఆ " నవ"నాయకుడు దాదాపు తొలి ప్రయత్నం లోనే సక్సెస్ అయ్యాడని మండల తెలుగు దేశం పార్టీలో గుస గుసలు వినిపిస్తున్నాయి.అయితే దీనికి ఆ ముగ్గురిలో ఒక మండల నాయికుడు అండదండలు పుష్కలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. ఇది తెలిసి మండలంలో ప్రొటోకాల్ కలిగిన మరో నాయికుడు "మై హూనా!" అంటూ నాలుగోవాడు,రంగంలో కి దిగినట్లు సమాచారం.మార్కెట్ కమిటీ చైర్మన్ గిరీ పోటీలో తానూ ఉన్నానని చెబుతూ, పైరవీలు చేస్తున్న వారికి మోకాలు అడ్డుతున్నట్లు తెలుస్తోంది. మండల పార్టీలో ప్రధాన కార్యదర్శి గా ఉన్న తనకు ఈ హోదా చాలదా!అని తన వాదనను బలంగా వినిపిస్తున్నట్లు సమాచారం.సీనియర్లు కోటాలో నైనా నేనే అర్హుడు నని ఆఫ్ ది రికార్డుగా ఆ నేత చెబుతున్నాడు. ఇదిలా ఉండగా వైయస్సార్ పార్టీలో ఐదేళ్లు భర్తీ చేయకుండా నీరు గార్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇప్పటికైనా భర్తీ చేస్తారనే పుకార్లు రావడంతో, దీనిపై మండలం లో తెలుగు దేశం కేడరులో చర్చోపర్చలు జరుగుతున్నాయి. దీనితో తెలుగు దేశం పార్టీ నూతన వర్గం లో నయా జోష్ మొదలైంది. సత్వర నిర్ణయాలుతో మరిన్ని నామినేటడ్ పదవుల భర్తీ అయితే తమకు కూడా ఒక పదవి దక్కదా! అని మరికొందరు ఆశిస్తున్న వారూ ఉన్నారు

## వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం దళిత బహుజన జేపీసీ నేతలు ఖండన

### వంగర అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**వంగర, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని దళిత రాష్ట్ర, ఉత్తరాంధ్రా నాయకులు మజ్జి గణపతి, గణపతి రావు తదితరులు కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. శుక్రవారం నాడు వంగరలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం,సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తో ఎస్సీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బహుజనులకు రాజ్యాధికారంలోకి రాకుండా కుట్రలో భాగమే ఎస్సీ వర్గీకరణ తీర్పెనిదర్శనమని దళితబహుజన సంఘాలు జేపీసీ నాయకులు తీవ్రంగాధ్వజమెత్తారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఐక్యవేదిక ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి, దళిత సేన రాష్ట్ర కార్యదర్శి ఎం గణపతి రావు మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న దళిత జాతిని విడదీయాలని ప్రధానమంత్రి మోడీ కుట్ర చేయడం, దానిలో బాగమే సుప్రీంకోర్టు కూడా భాగ్యస్వామ్యం కావడం విచారకరమన్నారు. మంద కృష్ణ మాదిగను పావుగా వాడుకొని భారతీయ జనతా పార్టీ ( బిజెపి ) దళితులను, దళిత బహుజనలను విభజించు పాలించు విధానానికి కుట్ర పన్నుతుందని తీవ్రంగావిమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన కులాలు జాబితాను మార్చటానికి వీలులేదని జస్టిస్ బేల ఎం త్రివేది తీర్పునివ్వడం హర్షనీయమన్నారు. అందరూ ఎస్సీలకు వర్తించే రిజర్వేషన్ ఫలాలను కొన్ని ఉప కులాలకు కేటాయించే అధికారం రాష్ట్రాలకు లేదని, రిజర్వేషన్లకు సంబంధించిన ఎలాంటి కార్యనిర్వాహక చట్టపరమైన అధికారాలు



రాష్ట్ర ప్రభుత్వాలకు లేవని జస్టిస్ బేల ఎం త్రివేది తీర్పులో స్పష్టం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 6.1 నిష్పత్తిలో ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ఉద్యోగులు స్వచ్ఛంద సేవా సంస్థలు మీడియా, రాజ్యాంగం పై అవగాహన ఉన్న నిపుణులు తదితరులు ఎస్సీవర్గీకరణకు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మద్దతిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసంముందుకు రావాలని పిలు పునిచ్చారు. అవసరమైతే చలో ఢిల్లీ, ఆందోళన కార్యక్రమాలుకు వెనుక ఆడబోమని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన వంగర మండల అధ్యక్షుడు దర్రు రాంబాబు, కార్యదర్శి కొప్పర బుజ్జి, బహుజన ఐక్యవేదిక అధ్యక్ష, కార్యదర్శులు చిత్తిరి గంగులు సిర్లి రాజు, సామాజిక న్యాయ పోరాట సంఘం అధ్యక్ష కార్యదర్శులు మజ్జి ఉదయ్ రామ్, జెన్ని చిన్న, దళిత ఐక్యవేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు యలగాడ సింహాచలం బొత్స సరోజినీ వంటల లక్ష్మి, వడ్డీ పార్వతి, పి సింహాచలం, ప్రవీణ్, వెంకయ్య సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

### కేరళ వరద బాధితులు సహాయార్థం సిపిఎం పార్టీ

## భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో రిలీఫ్ ఫండ్ సేకరణ




**భీమునిపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కేరళ రాష్ట్రంలో వాయినాడు జిల్లా మిగత ప్రాంతాల్లో వర్షాలు వరదలతో సుమారు 300కు పైగా మృత్యువాత వెయ్యి మందికి పైగా తీవ్ర గాయాలు ఇంకా అనేకమంది కొండ చర్యలు కింద నలిగి కుటుంబాల కుటుంబాలుగా మృత్యువాత పడుతున్నారు వారి సహాయార్థం రిలీఫ్ ఫండ్ వసూలు చేసి పంపాలని సిపిఎం పార్టీ పిలుపుమేరకు భీమిలి చిన్న బజారు ప్రాంతంలో రిలీఫ్ ఫండ్స్ సేకరణ జరిగింది. ముందుగా వర్తక సంఘం అధ్యక్షులు వెంకటరమణ ప్రారంభించగా 5,517/- రూపాయలు రిలీఫ్ ఫండ్ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్. అప్పలనాయుడు, నాగరాజు, భీమిలి ముఠామేస్త్రి గురప్ప, మిగతా ముఠా కార్మికులు ఎ. పోల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం స్థల పరిశీలన చేసిన ఆర్డీఓ

### ఏపీఐఐసీ భూములు పరిశీలన

**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఏపీఐఐసీ సేకరించిన భూములను నర్సీపట్నం డివిజనల్ అధికారి జయరాం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఏపీఐఐసి అధికారులతో పాటు కలిసి పరిశీలించారు. పరిశ్రమలు నిమిత్తం ఏర్పాటు చేసే పవర్ స్టేషన్ కు సంబంధించిన భూములను పరిశీలించడంతోపాటు ఏపీఐఐసీ సేకరించిన భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత మంది రైతులకు పరిహారం అందింది ఎంతమందికి అందాల్సిందే అనేది రైతులని అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం కాగిత,వేంపాడు లో స్థల పరిశీలన ఆర్డిఓ జయరాం పరిశీలించారు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ రైతుతో కలిసి భూములను చూపిస్తూ ఇంతవరకు పరిహారం అందని రైతులకు భూసేకరణ చేసిన భూములకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేసి వారికి న్యాయం చేయాలని నిర్మాణాలకు ఎటువంటి ఆటంకం ఉండదని తెలియజేశారు. రైతులకు న్యాయం చేసే



విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆర్డిఓ ను కోరారు. ఆయనతోపాటు ఇంచార్జ్ తాసిల్దార్ నాగిరెడ్డి సత్యనారాయణ, సర్వే మూర్తి, ఇంచార్జి ఆర్ ఐ కన్నబాబు, రైతులు గంట నరసింహారావు, సురకాసుల పెద్ద గోవిందు, అయినంపూడి అప్పలరాజు,ఏరిపిల్లి అప్పలరాజు,గింజాలా వెంకటరమణ,అయినంపూడి సురేష్ రాజు, తదితరులు ఉన్నారు.

## రైవాడ నుంచి సాగునీరు విడుదల

**దేవరాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ జలాశయం నుంచి సాగునీటి అవసరాల కోసం కుడి, ఎడమ కాలువల ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. స్థానిక రైవాడ జలాశయం అధికారుల సమక్షంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు సాగునీరు విడుదల చేశారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి గతంలో రైతులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్ లో సాగునీరు విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎడమ కాలువ ద్వారా 100 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని దిగువ ఆయికట్టుకు విడుదల చేశారు. రైవాడ జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్ల కాగా నీరు విడుదల చేసిన నాటికి 108.60 మెంటల్ వద్ద నమోదయింది. జలాశయంలోకి ఇన్ఫ్లో 300 క్యూసెక్కుల నీరు వచ్చే చేరుతుంది. ప్రస్తుతం 1.50 టి.ఎం.సిల నీరు నిల్వ ఉందని జలాశయం డిఈఈ ఆర్.సత్యం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం డిఈఈ వేణుగోపాల్ నాయుడు, ఏఈఈలు నరేష్, కిషోర్, రవి ప్రకాష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, టిడిపి నాయకులు పోతల పాత్రునాయుడు, రెడ్డి బలరాం, పోతల నాయుడు బాబు, కొమర బాబురావు, కిల్లి గోవింద, పూడి నారాయణమూర్తి,లెక్కల అవతారం, బిజెపి నాయకులు కాళ్ళ ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలి

### -పౌష్టికాహారం ప్రదర్శన స్టాల్ ఏర్పాటు
### -అంగన్వాడి వర్కర్లు లావణ్య, కల్పనల, ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి మండలం ఉల్లి భద్ర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పౌష్టికాహార ప్రదర్శ న ఏర్పాటు చేశారు. అదే విధంగా తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ వర్కర్లు ఎస్ లావణ్య, మరడాన కల్పనల ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. పౌష్టికాహారం ప్రదర్శనలో భాగంగా కాయగూరలు, ఆకు కూరలు, పళ్ళు , తదితర వాటిని ప్రదర్శించారు. ఈసందర్భంగా పౌష్టి కాహారం యొక్క ఆవశ్యకతను గర్భిణీలు బాలింతలకు వివ రించారు. అనంతరం జరిగిన సమావేశంలో అంగన్వాడి వర్కర్లు లావణ్య, కల్పనలు, మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతల్లో, రక్తహీన తను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మరడాన గంగాభవాని, అంగన్వాడి సహాయకులు తది తరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి కృషి



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస పలాస నియోజకవర్గ తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శ్రీకాకుళం జిల్లా, పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. విద్యార్థులంతా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటే జీవితంలో గొప్ప విజయాలను అందుకుంటారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు లొడగల కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, గాలి కృష్ణారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్ కుమార్, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, జోగ మల్లేష్, కుత్తమ లక్ష్మణరావు, కొరికాన శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి అడ్డంగా నిలిచిన భారీ లారీ

### -వాహనాల రాకపోకలకు అంతరాయం
### -ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన పోలీసులు



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి జట్టుట్రస్ట్ నూతన కార్యాలయం వద్ద గురువారం రాత్రి భారీ వాహనం రహదారికి అడ్డంగా నిలిచిపోయింది. చత్తీస్ గడ్ నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న భారీ లారీ తోటపల్లి పాత రెగ్యులేటర్ సమీపంలోని రహదారి మలుపు వద్ద తిరగలేని కారణంగా తిరిగి వెనక్కు వచ్చే క్రమంలో రహదారికి అడ్డంగా లారీ నిలిచిపోయింది. దీంతో అటు కురుపాం వైపు వెళ్లే వాహనాలు, ఇటు పార్వతీపురం వచ్చే వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న గరుగుబిల్లి పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించేందుకు చర్యలు చేపట్టడంతో వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగాయని జట్టు సిబ్బంది మరడాన గౌరీశంకర్రావు, గొల్లు మురళీమోహన్‌లు తెలిపారు.

## యాజమాన్య పద్ధతుల పాటిస్తే వరిలో అధిక దిగుబడి

### వ్యవసాయ అధికారిణి రూప




**రావికమతం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తే వరి సాగులో అధిక దిగుబడి సాధ్యమని మండల వ్యవసాయశాఖ అధికారిణి డి. రూప సూచించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలో గుడివాడలో శుక్రవారం వరి నాట్లును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నారు చివర్లను తుంచి నాటితే ఆకు ముడత, కాండం తొలచే పురుగు పైరుకు ఆశించవన్నారు. వరి నారు వేర్లను సూడోమోనస్ ద్రావణంలో ముంచి నాటితే పాముపొడ తెగులు సోకదన్నారు. కుదుళ్లకు కుదుళ్లకు మధ్య దూరం కాలు బాటలు కు సరిపడా వదులుకుంటే పైరు దోమపోటుకు గురికాదన్నారు. ఒక చదరపు మీటర్ పరిధిలో 33 కుదుళ్ళు నాటిన యెడల అధిక దిగుబడి సాధ్యమని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ నారుకు చిగురు తీసి ఉడుపులు



**వంగర, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని కింజంగిలో రైతు వేమిరెడ్డి సూర్యనారాయణ వరి నారుకు విత్తన శుద్ధి చేసి నారుకు చిగుళ్లు తొలగించి ఉడుపులు చేస్తున్నారు. మండలంలో మరువాడ యూనిట్ ఇంచార్జీ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జీ అర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో మండలంలో కింజంగి గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో వేమిరెడ్డి సూర్యనారాయణ వరినారుకు విత్తనశుద్ధి చేసి కొసలు తుంచి వరుసలు లో నాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వరుస లలో తూర్పు ,పడమర దిశగా వుడుచు కోవడం వలన గాలి ,వెలుతురు క్రాప్ కు తగలటం వలన దోమపోటు నివారించు కోవచ్చు అని చీడ పీడలు రావటానికి అవకాశం వుండదనియు, పిలకలు అధికంగా వస్తాయి అని ఆయన వివరించారు. ముందుగా ఉడిచిన వరి పొలం లో కాలి బాటలు నేరుగా వేయించటం, కాలి బాటలు తీయడం వలన కూడా దోమ పోటు ను నివారించవచ్చు ననివారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసి ఆర్ పి,పోలినాయుడు రైతు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమంజసం కాదు

## మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు



**తగరపువలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అన్నదమ్ముల కలిసిమెలిసి ఉన్న మాల, మాదిగ కులాలను వర్గీకరణ పేరుతో విభజించడం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏడుగురు సభ్యులగల సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్రానికి ఎస్సీ వర్గీకరణ చేసే అవకాశాన్ని కనిపిస్తూ ఇచ్చినటువంటి తీర్పును నిరసిస్తూ మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపకులు భాగం గోపాలరావు నాయకత్వంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిలి జోన్ తగరపువలస అంబేద్కర్ కూడలి వద్ద గోపాలరావు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తపరిచారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయకుండానే వర్గీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. వర్గీకరణలో చేపట్టిన ప్రాతిపదిక అంశాలు ఏమిటని ప్రశ్నించారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండడంతో అధికారాన్ని కోల్పోయారన్నారు. ఇదే కులాల మధ్య చిచ్చు కొనసాగితే 2029లో బిజెపి, టిడిపి అధికారం కోల్పోవడం తధ్యమని హెచ్చరించారు. ఈ విషయాలను పరిగణలలోకి తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కు తీసుకునే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. స్వతంత్రం నేటికీ 77 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా గ్రామీణ ప్రాంతాలలో మాలలు అధ్వాన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ కిరణ్ గుడివాడ సూర్యనారాయణ మామిడి శివ, భాగం కృష్ణ, ఉప్పాడ కిరణ్, మద్దిల తీన్ మూర్తి, రవ్వ ఈశ్వరరావు, గుడివాడ ఈశ్వరరావు, ఎడ్ల రమేష్ కుమార్, సందల సన్యాసిరావు, బోనీ ఆదిరాజు, ఎరుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణంరాజుపేటలో యాంటీ డ్రగ్స్ ర్యాలీ




**భీమునిపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, కృష్ణంరాజుపేట, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ వాడడం వలన ఆర్థికంగా శారీరకంగా మానసికంగా కలిగే నష్టాలను గ్రామాల్లో ఉన్న ఎంతమందికి తెలియచేయడం జరిగింది. ఈ డ్రగ్స్ వాడడం ఉన్న కిడ్నీస్ జీర్ణ వ్యవస్థ మరియు గుండె మొదలగు అవయవాలు పూర్తిగా పాడైపోయి దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతారని కుటుంబ యజమానులుగా ఉన్న మీరు ఇటువంటి మారకద్రవ్యాలను వినియోగించడం వలన కుటుంబంలో సమాజంలో చాలా చెడ్డ పేరు తెచ్చుకుంటారని మీ వల్ల మీ పిల్లలు జీవితాలు కూడా నాశనం అవుతుందని కాబట్టి ఈ క్షణమే పొగ త్రాగడం, మారక ద్రవ్యాల వాడకం పూర్తిగా మానుకోవాలని తెలియజేయడం జరిగింది.

# ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



**గొలుగొండ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యవంతమైనవని వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కేకే వివి గౌరి పేర్కొన్నారు శుక్రవారం తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామములో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ తల్లిపాలు వారోత్సవాలు వారం రోజులు పాటు మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ వి కే శ్రావ్య శ్రీ,, టీవీ రాఘవ, టి సత్యవతి, వరలక్ష్మి, పి భూలక్ష్మి, మనీ ,బి రత్నం, మంగతాయారు అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టిన మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్



**గొలుగొండ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలో లింగంపేట, గుజ్జుమను పాకల గ్రామాల్లోఅనేక సంవత్సరాలుగా ఆర్ అండ్ బి రోడ్డు గుంతల పడి దర్శనం ఇవ్వడంతో మాజీ జడ్పిటిసి చిటికెలు తారక వేణుగోపాల్ వాటిని కప్పి వేయించారు. ఈ ప్రాంతంలో స్థితులమై నా రోడ్లపై ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్దేశంతో గుంతలు ఏర్పడిన ప్రాంతాలను కప్పి వేయించడం జరిగిందని తెలిపారు దీంతో ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు అందరూ మాజీ జెడ్పిటిసి చేసిన మంచి పనిపై పలువురు అభినందనలు తెలిపారు

# సామూహిక సీమంతాలు కార్యక్రమంలో సిడిపిఓ విజయ కుమారి



**కొయ్యూరు, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కొయ్యూరు మండల పరిధి లోని కంటారం,ఆర్ కొత్తూరు, ఎం మల్లవరం, కేంద్రాలలో శుక్రవారం మండల సిడిపిఓ విజయకుమారి తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ తో పాటు, అంగన్వాడి కార్యకర్తలు, ప్రైమరీ స్కూల్ టీచర్, సూపర్వైజర్ బాలామణి పాల్గొన్నారు.

# సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి

## -ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి
## -ఎన్నికల కోడ్‌కు లోబడి సాగిన మండల సర్వసభ్య సమావేశం



**దేవరాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ కు లోబడి జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలపై ఆయా అధికారులతో సమీక్షించి సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అసంతృప్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ భవనాలను పూర్తి చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై బి. కింతాడ, ఏ. కొత్తపల్లి, రైవాడ సర్పంచులు బూరె బాబురావు, చింతల వెంకటరమణ, చల్లా లక్ష్మి తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడారు. దీనిపై ఎమ్మెల్యే బండారు స్పందిస్తూ శాఖల వారీగా క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. నాడు నేడు, జలజీవన్ మిషన్ పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల పూర్తి వివరాలను అందించాలని ఈవో పిఆర్డి సంతోష్ నళినిని ఆదేశించారు. సంపద తయారీ కేంద్రాలలో పనిచేసే క్లాత్ మిత్రులకు పూర్వ పద్ధతిలో జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మండలంలోని ప్రహరీ గోడలు, రన్నింగ్ ట్రాక్ లేని ఉన్నత పాఠశాలలకు నిధులు మంజూరు చేసి నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం, వైస్ ఎంపీపీ -2 గంగా భవాని, ఎంపీడీవో ఎస్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**తగరపువలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఒక జాతికీ, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికీ ఒక పతాకం ఎంతో అవసరమని భావించి పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకానికి సరైన గుర్తింపు వచ్చిందని ఫలితంగా 22 జూలై, 1948న జాతీయ పతాకంగా భారత జాతి స్వీకరించిందని మండల విద్యాశాఖాధికారిణి2 అట్టాడ జయప్రద స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల , బంగ్లామెట్ట సందర్శన సమయంలో ఉదయం అసెంబ్లీ సమావేశంలో విద్యార్థులకు తెలియజేశారు. జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆయన గురించి విద్యార్థులకు వివరించారు. మేడమ్ బైకాజీ కామా, అనిబీసెంట్, సిస్టర్ నివేదిత భారత దేశానికి ఒక పతాకాన్ని రూపొందించాలని తమ వంతు ప్రయత్నం చేశారని కానీ ఆ అవకాశం వెంకయ్యకు మాత్రమే లభించిందని తెలిపారు. పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమర యోధుడుగా ప్రసిద్ధి చెందాడని అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ వెంకయ్య బందరు లోని జాతీయ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారని వ్యవసాయ శాస్త్రం, చరిత్రలతో పాటు విద్యార్థులకు గుర్రపుస్వారీ, వ్యాయామం, సైనిక శిక్షణ ఇచ్చేవారని అప్పట్లో చైనా జాతీయ నాయకుడైన 'సన్ యత్ సేన్ ' జీవిత చరిత్ర వ్రాశారని తెలియజేశారు. భారత జాతీయ పతాక సృష్టికర్త పింగళి వెంకయ్య స్మృత్యర్థం విజయవాడలో 2008 ఫిబ్రవరి 3 న తిరంగా (త్రివర్ణ) పరుగు నిర్వహించగా సుమారు లక్షమంది ఈ పరుగులో స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు. జయప్రద మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని దానికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. పాఠశాల రికార్డులు ,రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బోధనాభ్యాసన సామాగ్రిని మరింత మెరుగుపరిచి తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల తో ముచ్చటించి వారి నుండి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెండు నెలలకు ప్రగతి నివేదిక విడుదల

## పలాస నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌతు శిరీష



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మన పలాస.. మన అభివృద్ధి అనే నినాదంతో ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఆమె కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకోసారి ప్రగతి నివేదికను పాత్రికేయుల సమక్షంలో ప్రకటిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా గడచిన యాభై రోజులకు సంబంధించిన ప్రగతినివేదికను ఆమె విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా పింఛను సొమ్మును పెంపుదల చేశామని, చంద్రబాబు ప్రకటించిన నాటినుంచి లెక్కగట్టి ఒక్కో లబ్ధిదారునికి అదనంగా రూ. 3 వేలు అందించినట్లు చెప్పుకొచ్చారు. అలాగే దివ్యాంగులకు రెట్టింపు సొమ్మును పింఛనుగా అందిస్తున్నామని, మంచానికి పరిమితమైనవారికి రూ. 10 నుంచి రూ. 15 వేల వరకు ఇచ్చి వారికి అండగా ఉంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ముక్కలుగా విభజించి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందే తప్ప...అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. 2019 నుంచి వైసీపీ అధికారంలో ఉన్నన్ని రోజులను చీకటిరోజులుగా ఎమ్మెల్యే అభివర్ణించారు. 2024 జూన్ నుంచి మళ్లీ నూతన శకం ప్రారంభమయ్యిందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల భయాలను చంద్రబాబు పోగొట్టారన్నారు. జగనన్న కోలనీల పేరిట భూకబ్జాలు జరిగాయే తప్ప పేదలకు న్యాయం జరగలేదున్నారు. ఆఫ్‌షోర్ అంశాన్ని ప్రస్తావిస్తూ గతంలో రూ. 500 కోట్ల అంచనా వ్యయంతో ఉన్న ఈ ప్రాజెక్టుకు కనీసం గత వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని, ప్రస్తుతం ఆ అంచనా వ్యయం రూ. 800 కోట్లకు చేరిందని చెప్పారు. అయితే రానున్న మూడేళ్లలో ఆఫ్‌షోర్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సైకో మనస్తత్వమున్న అప్పలరాజు తన హయాంలో టిడ్కో ఇళ్లను నిర్మించకపోగా... పాతవాటికి రంగులు వేశారని దుయ్యబట్టారు. లబ్ధిదారులకు మొండిచేయి చూపి అప్పులపాలయ్యే విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. అయితే టిడ్కో, హుదూద్ ఇళ్లను డిసెంబర్ మాసాంతంలో లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ నాయకుడు లొడగల కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పిరికట్ల విఠల్‌రావు, గురిటీ సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, గాలి కృష్ణ, మల్లిపెద్ది నరేంద్ర బాబు (చిన్ని), కుత్తుం లక్ష్మణ, కిక్కర ఢల్లీరావు, చంద్రశేఖర్ త్యాడి, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడని కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు



**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను నర్సీపట్నం క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడును నర్సీపట్నం లో గంజాయి కోర్టు ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాస్థాయిలో ఒక బెంచ్ ఏర్పాటు చేయాలని మరియు ప్రస్తు తం ఉన్న కోర్టు భవనాలు విస్తరింప చేయాలని స్పీకర్ గారిని అభ్యర్థించారు. స్పీకర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారని సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్ట ప్రభాకర్, కార్యదర్శి, అనిమిరెడ్డి శివ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కోసూరి అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు పోక్కునూరు నరసింహం,కామిరెడ్డి అప్పల నాయుడు, రుత్తల అప్పారావు,కామిరెడ్డి సత్యనారయణ ఆనిమిరెడ్డి గోవిందరావు, లోకా లోవరాజు పాల్గొన్నారు.

# ఏయూ సెక్యూరిటీ డీన్ ప్రొఫెసర్ అరుణ్‌కు.. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అభినందన



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఏయూ సెక్యూరిటీ అండ్ రవాణా విభాగ డీన్‌గా నియమితులైన ఆచార్య అరుణ్‌కు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన గురువారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్ర అప్పారావు మాట్లాడుతూ ప్రొఫెసర్ అరుణ్‌కు ఈ అవకాశం కల్పించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో పరిజ్ఞానం కలిగి, ఏయూలో వివిధ విభాగాల్లోని ఉత్తరాంధ్ర ఆచార్యులకు మరిన్ని మంచి అవకాశాలు కల్పిస్తే రాష్ట్రాభివృద్ధితో పాటు విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఉత్తరాంధ్ర ఆచార్యులుగా తామంతా కృషి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు, టీడీపీ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, గతంలో సెక్యూరిటీ డీన్‌గా వ్యవహరించిన ఖాన్ ఏయూ సెక్యూరిటీ సిబ్బందికి, బోధనేతర సిబ్బందికి అనేక రకాలుగా నష్టపరిచి చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. ఏయూ ఆచార్యునిగా ఉత్తరాంధ్ర విద్యార్థులు, పరిశోధకులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, ఎంతో మందికి సహాయం చేసిన ఆచార్య అరుణ్‌కు మరింత ఉన్నత స్థితి కలగాలని ఆకాంక్షించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ మాట్లాడుతూ ఏయూ ఆచార్యుల్లో నిమ్న జాతులకు చెందిన ప్రొఫెసర్లున్నారని కొనియాడారు. కార్యక్రమంలో స్టూడెంట్ యునైటెడ్ నెట్‌వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. బసవ కృష్ణమూర్తి, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయూ ఇన్‌చార్జి కంటంరెడ్డి సూర్యనారాయణ, ఏయూ టీఎన్‌టీయూసీ నాయకులు రమేష్, విద్యార్థి సేన నాయకులు నాగరాజు, టీడీపీ నాయకులు కొయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు చెందిన వారికే ఏయూ వీసీగా నియమించాలి

## ఉత్తరాంధ్ర విద్యార్థి సేన డిమాండ్



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల విశ్వ విద్యాలయాలకు ఆయా జిల్లాలకు చెందిన ప్రొఫెసర్లనే వైస్ ఛాన్సలర్లగా నియమించాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏపీ ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరబ్ కౌర్‌కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, టీడీపీ నేత డాక్టర్ సుంకరి రమణమూర్తి ఆధ్వర్యంలో ఓ వినతిప పత్రం కూడా సమర్పించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ మేధస్సు, ప్రతిభా పాటవాలున్న వారిగా, దేశంలో అత్యంత మేధావులుగా పేరొందిన అనేకమంది ప్రొఫెసర్లు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారేనని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో మేధావులకు విభిన్న రంగాల్లో విశిష్ట సేవలందించిన ఆచార్యులకు కొదవే లేదపన్నారు. ఈ ప్రాంత ఆత్మ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందన్నారు. ఇదే విషయాన్ని తాము సెప్టెంబర్ 2023లో కూడా గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన గుర్తు చేశారు. ఏయూ, జేఎన్‌టీయూ, గురజాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, యూనివర్సిటీతో పాటు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలాంటి విద్యాసంస్థలకు ఒకరో ఇద్దరో తప్పితే ఉత్తరాంధ్రేతరుల్నే వీసీ లుగా నియమించారని, దీనివల్ల కొన్ని విశ్వవిద్యాలయాలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం కూడా ఏర్పడిరదని ఆందోళన చెందారు. గతంలో ఉత్తరాంధ్రకు చెందిన వీసీలు ఆయా విద్యా సంస్థల్ని ప్రగతి పథంలో నడిపించారన్నారు. ఏయూ, జేఎన్‌టీయూలో ఇతరుల పరిపాలనతో ఆయా విద్యా సంస్థలెంతగా మసకబారిపోయాయో అందరికీ తెలిసిందేనన్నారు. అందుకు స్పందించిన సౌరబ్ కౌర్ తాజా పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ యునైటెడ్ నెట్‌వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ బసవ కృష్ణమూర్తి, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయూ ఇన్‌చార్జి కంటంరెడ్డి సూర్యనారాయణ, నాగరాజు, టీడీపీ యువ నాయకులు కొయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు విశిష్టతపై అవగాహన



**కే కోటపాడు, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తల్లిపాల విశిష్టతపై పలువురు గర్భిణీలకు, బాలింతలకు స్థానిక ఐసిడిఎస్ ప్రోజెక్ట్ సూపర్వైజర్ జి.ఆదిలక్ష్మి అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం చౌడువాడ అంగన్వాడి సెంటర్ 4 లో అంగన్వాడి సిబ్బంది, మహిళా పోలీసులు, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించాలని తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ పరదేశమ్మ ఎస్. సత్యవతి, ఎం ఎల్ హెచ్పి మాధవి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**సింగం దొరపాలెంలో**

తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం సింగందొరపాలెం అంగన్వాడి సెంటర్ నాలుగులో ప్రాజెక్టు సూపర్వైజర్ ఎల్. బి. సుశీల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎల్.బి సుశీల, మహిళా పోలీస్, అంగన్వాడీ వర్కర్స్ ఇమంది రమణమ్మ, లెక్కల వెంకట లక్ష్మి, ఆయాలు, ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అన్నివేళలా అండగా గౌతు శిరీష

## ఎరువుల పంపిణీలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం అన్నదాతను అన్నివేళలా అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భరోసానిచ్చారు. పలాస మండలం, బ్రాహ్మణతర్లా గ్రామంలో శుక్రవారం చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా అభివర్ణించారు. గత ఐదేళ్లు సాగునీటి కోసం రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని, తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి బాధలను నేరుగా చూశానని, వారి బాధలను తొలగించేందుకు తాను ఎమ్మెల్యేగా చిత్తశుద్ధితో పని చేసినట్లు చెప్పారు. నిర్ణీత సమయం కంటే ముందుగానే రైతులకు పుష్కలంగా సాగునీటిని అందించామన్నారు. సకాలంలో సాగునీరు రావడంతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారని.. ఈ క్రమంలో అందుబాటులో ఎరువులను కూడా ఉంచినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నక్కపల్లి పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈవో



**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని డిప్యూటీ డీఈఓ పి.అప్పారావు సూచించారు. పేరెంట్స్ కమిటీ ఎన్నికలపై నక్కపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఒక్కొక్క తరగతిలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముగ్గురిని ఎంపిక చేయాలన్నారు. వీరిలో కనీసం ఇద్దరు మహిళలు ఉండాలన్నారు. పారదర్శంగా పాఠశాల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.

# పారిశుధ్యంపై తక్షణమే చర్యలు చేపట్టాలి

## -హొటల్ నిర్వహించేవారు వేడినీరు సప్లై చేయాలి
## -ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు
## -శానిటరీ సెక్రెటరీలకు ఆదేశాలు జారీ చేసిన కమిషనర్ రవిబాబు



**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘంలో పారిశుధ్యం పై చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పూడి రవిబాబు తెలిపారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలతుడడంతో నర్సీపట్నం పురపాలక సంఘంలో సానిటరీ సెక్రటరీలతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సిబ్బందితో డ్రైనేజీలు. కల్వర్టులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు క్లీన్ చేయించాలని. కొబ్బరిబండాలు అమ్మే వారు కొబ్బరి బొండాలను చెక్కలుగా చేయాలని. ప్లాస్టిక్ కవర్లు నిషేధించిన కారణంగా పట్టణంలో ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడరాదని ప్లాస్టిక్ కవర్లు అమ్మ రాదని నిబంధనల అతిక్రమించి అమ్మితే జరిమానా విధించడం. కేసులునమోదు చేయడం జరుగుతుందని. హొటళ్లలో కస్టమర్లకు వేడి నీరు మాత్రమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు .ఎవరైనా సరే నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ పూడి రవి బాబు తెలిపారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# బురదమయంగా పెట్రోల్ బంక్

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**దుంబ్రిగుడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మండల కేంద్రంలోని జిసిసి పెట్రోల్ బంక్ ఎదురుగా బురద మయంగా ఉండడంతో పెట్రోల్, డీజిల్ కోసం వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ హెచ్ 516 ఈ హైవే రోడ్డు నిర్మాణం కోసం రోడ్డు కిరువైపులా కాలువలు నిర్మించి మట్టి తీసి వదిలేయడం వల్ల పెట్రోల్ బంకు ఎదురుగా బురద ఏర్పడడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్ బంక్ అధికారులు కూడా బురదను తొలగించకపోవడంతో వాహనదారులు వారి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న బురదను తొలగించే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.